1
నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | సెప్టెంబర్ 11, 2023 | www.navatelangana.com

నేటి నుంచి అంగన్వాడీల సమ్మె

మహబూబ్ నగర్ : సోమవారం నుండి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ, ఏఐటియుసి జేఏసీగా రాష్ట్రవ్యాప్త సమ్మె ప్రారంభమవుతుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోనూ అంగన్వాడి టీచర్లను ఆయాలను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనాలు రూ. 26 వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ టీచర్కు పది లక్షలు, హెల్పర్ కు ఐదు లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 60 సంవత్సరాలకే వాలంటరీ రిటైర్మెంట్ అనుమతించాలన్నారు. ప్రమోషన్లు కల్పించాలని ,మినీ అంగన్వా డీ లను మేను అంగన్వాడీలుగా గుర్తించాలన్నారు. అంగన్వాడీ ఖాళీ పోస్టులన్నిటిని భర్తీ చేయాలని చేయాలన్నారు. 2018 లో పెంచిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం టీచర్ కు 1500, హెల్పర్ కు 750 ,మినీ టీచర్ కు వెయ్యి రూపాయలు తక్షణం విడుదల చేయాలని, అంగన్వాడిలకు రావలసిన కూరగాయల బిల్లులు తరక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలోను సమ్మె కొనసాగిస్తున్నామని,మండల కేంద్రాల్లో టెంట్లు వేసుకుని సమ్మె కొనసాగించాలని ఆయన తెలిపారు.

గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలి

• వికారాబాద్ జిల్లా సాధన సమితి

నవతెలంగాణ-గండీడ్



మండల కేంద్రంలో ఆదివారం గండీడ్ మండలం ను వికారాబాద్ జిల్లాలో కలపాలని వికారాబాద్ జిల్లా సాధన సమితి సభ్యులు విలేకరుల సమావేశంలో తెలిపార్చు.విద్య పరంగా,ఉద్యోగపరంగా,రాజకీయపరంగా అన్ని రంగాల్లో వెనకబడిపోవడం జరిగిందని,విద్యాపరంగా చాలా నష్టం జరుగుతున్నదున ఈ గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని వివిధ గ్రామాలనుండి విద్యావంతులు యువకులు గ్రామపెద్దలు అన్నివర్గాల వారు మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో జంగళ్ల వెంకటయ్య,బోడి వెంకటయ్య సిరాజ్,అంజిలయ్య, వివిధ గ్రామాల విద్యావంతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ధీశాలి ఐలమ్మ

- ఐలమ్మ ఆశలను కొనసాగిస్తాం
- మంత్రులు,ఎమ్మెల్యేలు,
- ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగిస్తాం'
- సీపీఐ(ఎం) నాయకులు, వివిధ పార్టీల,ప్రజా సంఘాల నాయకులు
- తెలంగాణ పోరాటం వార్షికోత్సవాలను జయప్రదం చేయండి
- ఆమె చిత్రపటానికి ఘననివాళ్లు





భూమికోసం

భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన సాయంత్రం రైతాంగ పోరాటంలో భూస్వాములపై అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ. భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ఆంధ్ర మహాసభ పేరుతో దొరల దౌర్జన్యలను ఆకత్యాలను ఎదిరించిన చరిత్ర. విసునూరు రామచంద్ర రెడ్డికి వ్యతిరేకంగా గడీలను బద్దలు కొట్టి గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన దీరవనిత. 10 లక్షల ఎకరాల భూమిని పంచారు.అదేవిధంగా చాకలి ఐలమ్మ సాగుచేసిన భూమిలో ధాన్యాన్ని ఎత్తుక పోవడానికి దొరలు వస్తే ఎర్రజెండా అండతో వారిని తరిమి తరిమి కొట్టినట్టువంటి చరిత్ర ఐలమ్మది.ఆశయాలను కొనసాగిస్తామని పలువురు నాయకులు అన్నారు. వీరతెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో ఐలమ్మ పాత్ర గణనీయమైందని పలువురు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు సీనియర్ నాయకులు కే గోపాల్ ఆధ్వర్యంలో ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని నిర్వహించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. జోగులాంబ గద్వాల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38వవర్ధంతిని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అచ్చంపేట రూరల్ పరిధిలోని తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చాకలి ఐలమ్మ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నారాయణపేట మండల పరిధిలోని దామరగిద్ద మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని దామరగిద్ద మండల కేంద్రంలోమండల కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి









మిడ్జిల్ ఎస్సైగా శివ నాగేశ్వర్ నాయుడు

నవ తెలంగాణ -మిడ్జిల్



మిడ్జిల్ ఎస్సైగా శివ నాగేశ్వర్ నాయుడు ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. మిడ్జిల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై రామ్ లాల్ నాయక్ ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు ఈ సందర్భంగా ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు మాట్లాడుతూ ప్రజల అందరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. నూతన ఎస్సై పోలీస్ సిబ్బంది ఘనంగా శాలువా పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే..

నవతెలంగాణ- బాలానగర్

ప్రతి సంవత్సరం జరిగే సెప్టెంబర్ మాసంలో జరిగే బోనాల పండుగ సందర్భంగా ఆదివారం జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల కోట మైసమ్మ బోనాల ఉత్సవాల్లో ఉన్నారు .ఎన్ని పనులు ఉన్నా ప్రజలతో మమేకమై ప్రజలను కలిసినట్లు ఉంటుంది అమ్మవారి దీవెనలు ఉంటాయని లక్ష్మారెడ్డి కుడిత్యాల బోనాల్లో పాల్గొన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు ,రాష్ట్ర గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్ ,సర్పంచ్ మల్లేష్ యాదవ్ ,ఎంపీటీసీ ప్రదీప్ కుమార్ ,మాజీ సింగల్ విండో డైరెక్టర్ మల్లేష్ ఆవుల నర్సింహులు, గుడి దాత శ్రీధర్ గౌడ్, మాజీ సర్పంచ్లు మీ శరణమయ్యప్ప ,లక్ష్మీనారాయణ, ఉన్నారు .

షీటీమ్స్ తో నిరంతరం నిఘా : ఎస్పీ



మహబూబ్ నగర్ : పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీం తో మహిళలకు బాలికలకు భద్రత భరోసా కల్పిస్తున్నామని ఎస్ పి. కే నరసింహ అన్నారు. ఆదివారం ఎస్పీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు,బాలికలు,విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సంవత్సరం 2023 లో మొత్తం ఫిర్యాదులు 72,హాట్ స్పాట్- 230, ఎఫ్ ఐ ఆర్-17, పెట్టి కేస్ -02, రెడ్ హ్యాండెడ్-03, కౌన్సెలింగ్-37 అవగాహన కార్యక్రమాలు-81, చేయడం నిర్వహించారు. జిల్లాలో షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవ్ టీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నారు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలు ,బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు, బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ సమావేశంలో సి టీం సిబ్బంది పాల్గొన్నారు.

జడ్చర్ల నియోజకవర్గ యువజన సదస్సు విజయవంతం

జడ్చర్ల: జడ్చర్ల నియోజకవర్గ యువజన సదస్సు కార్యక్రమం విజయవంతమైందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని 6 మండలాలలోని బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, మండల అధ్యక్షులు అందరూ కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన యువజన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది అన్నారు దేశంలోని 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందన్నారు తెలంగాణ రాకముందుకు పాలకులు తెలంగాణను చులకనగా చూసేవారు అన్ని రకాలుగా వెనుకబడిన ప్రాంతంగా తెలంగాణ ఉండింది. అలాంటి తెలంగాణను కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను సాధించుకున్నామన్నారు. సాధించుకుని తెలంగాణలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జడ్చర్ల నియోజకవర్గం మిగతా నియోజకవర్గాల కంటే అభివృద్ధిలో ముందు ఉంచుతానన్నారు. నేటి యువత రేపటి నాయకులు అన్నారు కాబట్టి బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలియజేస్తూ పనిచేసే నాయకునికి ఓట్లు వేయాలని ప్రతిపక్షాలకు గట్టిగా బుద్ధి చెప్పాలని వచ్చే ఎన్నికలలో స్వార్థం లేని నాయకునీ ఎన్నుకోవాలని అన్నారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దని వారు చెప్పే హామీలన్నీ బూటకమన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం పనిచేసే పార్టీని ఎన్నుకోవాలని అన్నారు. అనంతరం ఆరు మండలాల యువజనఅధ్యక్షులు, బండారి వెంకటేష్, మెన్డే శ్రీను, ప్రకాష్, బంగారు, కదిరి శేఖర్ ,వల్లూరు వీరేష్‌లు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమన్యు రెడ్డి, పట్లోళ్ల నాగిరెడ్డి మరియు భారీ ఎత్తున యువకులు హాజరై సదస్సును విజయవంతం చేశారన్నారు.

ఆంజనేయ స్వామి దేవాలయానికి భూమి పూజ

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కుత్నేపల్లి బోడగుట్ట గ్రామ పంచాయతీ లో ఆదివారం పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి గారు హాజరై ఆంజనేయ స్వామి దేవాలయానికి వారి నాయనమ్మకీ"శే శ్రీ చించొడ్ రేణుక దేవి గారి స్మరకార్థం తో దేవాలయ నిర్మాణనికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సేవ్యనాయక్ మరియు వార్డ్ మెంబెర్స్, తండా పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బహుజనవాదానిదే విజయం

• ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ఐక్యత ద్వారానే బహుజన రాజ్యం సాధ్యమని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణములోని పద్మశాలి భవనంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చాప కింద నీరులా బహుజన వాదం ప్రవహిస్తుందని యువత ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశములో ఒక శాతం ఉన్న దొరలు పెత్తందారులు 99 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను అణిచివేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులు రెవిన్యూ అధికారులు వివిధ ప్రభుత్వ శాఖల కు చెందిన వారు ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నారని ఆయన దుయపడ్డారు. మొన్నటి వరకు రెండు పడకల గదుల నిర్మాణం ఉచితంగా చేయించి ఇస్తామని నమ్మ బలికిన పాలకులు ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో కొత్త నాటకానికి తీరలేపారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అవి కూడా ఎమ్మెల్యేలు ఎంపీల చేతిలో పెట్టి తమ కార్యకర్తలకే వచ్చేలా చేస్తున్నారని ఆయన విమర్శించారు. అసలు పూర్తికాని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రారంభోత్సవాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. స్వతంత్ర సంబరాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 104 కోట్లు ఖర్చు చేసిందని ఇప్పుడు పాలమూరు ప్రాజెక్టు పేరుతో ప్రజాధనాన డ్యూటీ చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి రీడ్ డిజైన్ పేరుతో 52056 కోట్లతో బడ్జెట్ కేటాయించి ప్రజా ధనం ఖర్చు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రధాన ప్రాజెక్టులైన పాలమూరు రంగారెడ్డి డిండి కింద నిర్వాసితులైన పేదలకు ఇప్పటికీ పరిహారం ఎందుకు చెల్లించలేదని ఆయన అన్నారు. క్లస్టర్లు సొరంగాలు రిజర్వాయర్లు పూర్తికాకుండానే నీళ్లు ఎలా వదులుతారు అని ఆయన నిలదీశారు. తాను అధికారం చేపట్టిన నాటినుండి ప్రజలను నీళ్లలో ముంచుతున్నాడని ఆయన అన్నారు. కాళేశ్వరం మీద ఉన్న ప్రేమ పాలమూరు రంగారెడ్డి పై ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్ము శ్రీనివాసులు యాదవ్ ఆంజనేయులు జంగయ్య జంగయ్య మల్లేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన ఎర్రజెండాను ఎగరవేయాలి : సీపీఐ(ఎం)



హన్వాడ : గ్రామ గ్రామాన ఎర్రజెండాను ఎగరవేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ క్లాసులు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఏ లక్ష్మయ్య హాజరయ్యారు అనంతరం తెలంగాణ సాయుధం రైతాంగ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి ఆమె చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం దోపిడి దొరల దౌర్జన్యాలను ఎదిరించి నా వీరవనిత చిట్యాల ఐలమ్మని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో యువకులను రైతు కూలీలను ఏకం చేసి ఎర్రజెండా నీడలో గ్రామ గ్రామాన జెండాను ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి యం రాములు, రేఖమయ్య, సంకర రాములు, గోపాల్ శంకర్ ,చిన్నయ్య ,అంజయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లోకి చేరికలు..



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఈదిగానిపల్లి కాంగ్రెస్, బీజేపీ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలోకి ఈదిగానిపల్లి గ్రామంలోని 20 మందికి పైగా యువకులు, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి , అభిమన్యు రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ పథకాలను, జరుగుతున్న అభివృద్ధిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిపాలని జేయాలని కోరారు.

ప్రభుత్వ అధికారులకు బదిలీ తప్పదు : ఎంపీపీ



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రభుత్వ అధికారులకు బదిలీ తప్పదని ఉద్యోగంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు సేవ చేస్తే ప్రజలు ఎప్పుడు కూడా మర్చిపోరని ప్రజాప్రతినిధుల కంటే ప్రభుత్వ అధికారులను ప్రజలు చాలాకాలం గుర్తించుకుంటారని ఎంపీపీ బరిగల సుదర్శన్ అన్నారు. మిడ్జిల్ ఎస్సై రాములాలు నాయక్ మిడిల్ నుండి పాలమూరు ఎస్పీ ఆఫీసుకు బదిలీ అయ్యారు, కొల్లాపూర్ లో పోలీస్ స్టేషన్ టూ లో విధులు నిర్వహిస్తూ బదిలీపై శివ నాగేశ్వర్ నాయుడు మిడ్జిల్లో పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శాల్వా పూలమాలతో స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగంలో ఉన్నప్పుడు రాజకీయాలకతీతంగా పేద ప్రజలకు సేవ చేసినప్పుడే అధికారులకు మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. అంతకుముందుకు గిరిజన సంఘ నాయకులు దళిత సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సాల తో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాండు, జిల్లా నాయకులు బాల్ రెడ్డి, బాలు, దళిత సంఘం నాయకులు బాలయ్య, వెంకట్ రెడ్డి, యూత్ కింగ్ మండల అధ్యక్షుడు పట్నం బంగారు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ పవర్, ఎల్ హెచ్ పీ ఎస్ మండల అధ్యక్షులు విజయ్ నాయక్, జగన్ గౌడు, సురేష్ మాదిగ ,మంగలి మహేష్, గోపాల్, తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు,

పాలమూరు రంగారెడ్డి ద్వారా చెరువులు నింపి ఎండాకాలంలో అలుగులు వారిస్తాం

• రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ-హన్వాడ



మండల పరిధిలోని పులి గ్రామంలో కోటి 49 లక్షల తో బీటీ రోడ్డుకు రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 18 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు ప్రారంభించారు. 10 లక్షల వ్యయంతో సిడిపి నిధుల నుండి ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 16న కొల్లాపూర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు నార్లాపూర్ రిజర్వాయర్ నుండి నీరు విడుదల చేయడానికి వస్తున్నారన్నారు. ఎండాకాలంలో ప్రతి చెరువు నింపి నలుగురు పారిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందని అన్నారు గత పాలకులు ఇలాంటి అభివృద్ధి చేయలేరని అన్నారు గ్రామాలలో అనేక అభివృద్ధి జరిగిందని మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేసుకుంటామని అన్నారు ఎన్నికల సమయంలో వివిధ పార్టీల నాయకులు కల్లబొల్లి మాటలతో ప్రజలకు మభ్య పెడతారని అన్నారు. జరిగిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనార్మల రమణారెడ్డి, స్థానిక సర్పంచి శ్రీనివాసులు, ఎంపీటీసీ ,లక్ష్మమ్మ అంజలి రెడ్డి ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తాహసీల్దారు కిష్ట నాయక్ టిఆర్ఎస్ నాయకులు బెస్త యాదయ్య శ్రీనివాసులు కురుమూర్తి గౌడ్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ ఎస్ యువజన సదస్సుకు తరలిన యువకులు

నవతెలంగాణ- మిడ్జిల్

జడ్చర్ల నియోజకవర్గంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఆర్ ఎస్ యువజన సదస్సుకు యూత్ కింగ్ మండల అధ్యక్షులు బంగారు దూరంలో మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాల నుండి యువకులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాండు జండా ఊపి కాన్వాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బంగారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

జడ్చర్లలో నాలుగు సారి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లక్ష మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, బాలు, దళిత సంఘం నాయకులు బాలయ్య, బీమ్ రాజ్, ప్రేమ కుమార్,సురేష్ మాదిగ, వెంకటయ్య, జగన్ , లక్ష్మణ్ పవర్, రాములు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

పీడత వర్గాల పక్షాన నిలబడి పోరాడిన ధీరవనిత 'ఐలమ్మ'

- భూమికోసం, భుక్తి కోసమే ఐలమ్మ పోరాటం
- ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి
- మంత్రి శ్రీనివాస్ గౌడ్, సీపీఐ(ఎం) నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,అధికారులు



మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్ నగర్ : చాకలి వాళ్ళ కోసమే కాకుండా పీడత వర్గాల పక్షాన నిలబడి పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ వైతాళికురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐలమ్మ ఒక్క చాకలి వారి కోసం మాత్రమే పోరాడలేదు. పీడిత వర్గాల పక్షాన నిలబడి పోరాడిన విషయాలను ఆయన వివరించారు.ఆస్తుల దోపిడీ, మహిళలపై దౌర్జన్యాలు, దోపిడీ చేసే వారిపై పోరాడిన మహా నాయకురాలు ఐలమ్మ అని వారు అన్నారు.రావి నారాయణ రెడ్డి లాంటి యోధులతో కలిసి గడీలపై పోరాటం చేసిన ధీశాలి ఆమె అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు రవికిషన్ రెడ్డి, గోవిందు, తిరుపతమ్మ, పటేల్ ప్రవీణ్, నాయకులు మాల్యాద్రి రెడ్డి, రాష్ట్ర రజక సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు వై పురుషోత్తం, బీఆర్ఎస్ పార్టీ పట్టణ యువత అధ్యక్షుడు నవకాంత్, ఐలమ్మ సేవా సమితి అధ్యక్షుడు ఎల్ రామకృష్ణ, ఐలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నగేష్, రజక సంఘం నాయకులు నాగన్న, శివన్న, శ్రీహరి, బండారి శ్రీనివాసులు, పగడం మల్లేష్, దుర్గేశ్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ డెస్క్ : మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం దగ్గర సీపీఐ(ఎం) మద్దూరు మండల కార్యదర్శి అశోక్ , మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38వవర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, నాయకులు పల్లేర్ల కృష్ణ, మద్దురు క్రిష్ణ,సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి లు తో తెలంగాణ సాయుధ రైతన్న పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు సీనియర్ నాయకులు కే గోపాల్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో రాజ్ కుమార్ అధ్యక్షతన చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని సందర్భముగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని ఉద్దేశించిమాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం , వెట్టిచాకిరి ,విముక్తి కోసం ఆంధ్ర మహాసభ సహకారంతో తెలంగాణ పోరాటం జరిగిందని వారు తెలిపారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న, కావలి కేశవులు ,ఆదివిష్ణు, భాస్కర్, నాగరాజు శివకుమార్, మాణిక్యం, శివలి పాల్గొన్నారు.

బాలానగర్ : పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం బాలానగర్ జాతీయ రహదారి బస్టాండ్ కూడాలి వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుఅర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు యాదయ్య ,ఉడిత్యాల మామిడి గుట్ట చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ , రామయ్య , కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు రజక సంఘం సోదరులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో..



హన్వాడలో..

గద్దర్ సంస్మరణ సభ విజయవంతం



నవతెలంగాణ -చిన్నంబావి

మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో శనివారం గ్రామ రైతు కమిటి ఆఫీస్ దగ్గర గ్రామ యువత ఆధ్వర్యంలో ప్రజా యుద్ద నౌక గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీ బక్కి కురుమూర్తి అద్యక్షత వహించారు ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉస్మానియ యునివర్శిటి సభ్యులు డా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతు గద్దర్ జీవితం వడవని చరిత్రని ఆయన బుల్లెట్ ద్వార రాజ్యం రాదని అంబేడ్కర్ మార్గమే సరైన మార్గమని నమ్మి ఆ మార్గంలోనే మైనార్టీ ప్రజలు రాజ్యాధికారంలోకి వస్తారని చివరి రోజుల్లో ఆయనతో గడిపిన రోజులను గూర్చి వివరించారు. బక్కి శ్రీనివాసులు మాట్లాడుతు గద్దర్ జీవితాంతం తన శక్తినంతా అణగారిన వర్గాల కోసమే పోరాడారన్నారు చిన్నప్పటి నుండి కుల వివక్షను ఎదుర్కొంటూ ఎన్నో అవమానాలు పడ్డారన్నారు గ్రామ ఉప సర్పంచ్ మాట్లాడుతూ బుల్లెట్ కన్న కలం గొప్పదని నమ్మారు కలం కన్న బ్యాలేట్ గొప్పదన్నారు కార్యక్రమంలో నల్లమల్ల మురళి కళా బృందం పాటలతో ప్రజాభిమానులను ఆకట్టుకున్నారు. అదేవిదంగా తెలంగాణ దండోర వ్యవస్థాపక అద్యక్షులు మీసాల రాము, పాము నాగులు, మౌళాలి దగడపల్లి మోహన్ రెడ్డి ,అసెంబ్లీ కార్య దర్శి బొల్లి కురుమయ్య తదితరులు పాల్గోని గద్దర్ జీవిత ప్రయాణంలో ఆయన చేసిన త్యాగల గూర్చి వివరించారు ఈ కార్య క్రమంలో బక్కి పరందాములు, బక్కి విష్ణు, బక్కి శ్రీనివాస్ లు, బక్కి బాబు, బక్కి రమేష్, బక్కి శివ, వెంకటస్వామి, మొలకలపల్లి రామకృష్ణ, యువ మిత్రుడు పోతుగంటి చెన్నయ్య శ్రీమంత్ తదితరులు పాల్గొన్నారు.

బాడితుడిని బిఎస్పీ నాయకుల పరామర్శ

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామానికి చెందిన హమాలీ మేస్త్రి గిరెన్న బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైనందున రెండు మోకాల ఎముకలు విరిగాయి.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరెన్నను బిఎస్పీ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జ్ బసిరెడ్డి సంతోష్ రెడ్డి మదనాపురం మండల నాయకులతో కలిసి ఆదివారం నాడు పరామర్శించారు.అనంతరం వైద్య చికిత్సల వివరాల గురించి అడిగి తెలుసుకున్న తరువాత మెరుగైన వైద్యం అందించాలని అక్కడి డాక్టర్లను కోరారు.కార్యక్రమంలో బిఎస్పీ మండల అధ్యక్షులు బురాన్,జిల్లా ఉపాధ్యక్షులు మాసన్న,అసెంబ్లీ కన్వీనర్ బోయ కురుమన్న,మహిళా నాయకురాలు ఫాతిమా తదితరులున్నారు.

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

పెద్దమందడి : పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లి తాండలో ఆదివారం శివలింగ ప్రతిష్ట, అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభ ప్రతిష్ట, నాభిశిల ప్రతిష్టలో వనపర్తి నియోజకవర్గ నేత మేఘరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి తాండవాసులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మపల్లి సర్పంచ్ రమేష్, వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్, పెద్దమందడి సర్పంచ్ వెంకట స్వామి, గట్లఖానాపూర్ ఎంపీటీసీ దామోదర్, సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఐ. సత్యరెడ్డి, వార్డు సభ్యులు మన్నెమ్మ, రాముల నాయక్, బాల్య నాయక్, ఊదే నాయక్, లక్ష్మణ్ నాయక్, శివ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, రాఘవేందర్, సుదర్శన్, తిరుపతయ్య, వివిధ గ్రామాల నాయకులు , తాండవాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో పెబ్బేరు విద్యార్థి ప్రతిభ

పెబ్బేరు : సెప్టెంబర్ నెల 8 9 10 తేదీలలో కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో జీమ్మి జియాగ్రి స్పోర్ట్స్ హబ్లో జరిగిన 2 సౌత్ ఇండియన్ కరాటే ఫెడరేషన్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు వనపర్తి జిల్లా నుంచి ఎంపికైన పెబ్బేరు విద్యార్థి 2 సౌత్ ఇండియన్ పోటీలో చక్కటి ప్రథమ ఘనపరిచి పతకం సాధించింది విద్యార్థి కుమ్మితే 9 సంవత్సరాల బాలికల విభాగంలో పాల్గొన్న చందన బ్రౌన్స్ మెడల్ సాధించింది. ఈ విద్యార్థి సుమన్ చోట ఖాన్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నట్లు మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ గెలుపొందిన విద్యార్థిని తెలంగాణ కియో రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి రామస్వామి వనపర్తి జిల్లా కియో ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ జిల్లా సభ్యులందరూ కూడా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

సృష్టికి ప్రతిసృష్టి చేసే వాళ్లు విశ్వకర్మలు: మంత్రి



వనపర్తి : సృష్టికి సృష్టి చేసే వాళ్ళు విశ్వకర్మలు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాతికి శిల్పాన్ని చేసి రూపం ఇచ్చి దేవున్ని చేస్తారన్నారు. రైతుకు, వ్యవసాయానికి అవసరమైన నాగలి, కర్రు, గొర్రు, మేడితోక చేసేది విశ్వబ్రాహ్మణులు అన్నారు. ఆయన జ్ఞాపకార్థం వనపర్తి పార్టీ కార్యాలయం పక్కన ఆయన పేరిట పార్క్ ను, అందులో విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే దాని ప్రారంభోత్సవం ఉంటుందని, విశ్వకర్మలు అందరూ ఆ కార్యక్రమానికి హాజరు కావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ కేశవ్, టిఆర్ఎస్ కార్యకర్తలు విశ్వకర్మ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం : మంత్రి



వనపర్తి : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన 5వ వార్డు ఇందిరా కాలనీ నుండి నూతన ఓటర్లు, వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ లో 120 మంది యువకులు చేరారు. పెబ్బేరు మున్సిపాలిటీ నుండి గుంత్రాతి నిఖిల్ గౌడ్ ఆధ్వర్యంలో 200, శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల, గోపాల్ పేట మండలం చాకలి పల్లి నుండి బీఆర్ఎస్ లో 150 మంది ఆదివారం మంత్రి సమక్షంలో చేరారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -పెద్దమందడి

మండల పరిధిలోని మణిగిళ్ల గ్రామానికి చెందిన మంద మన్నేమ్మ గుండె పోటుతో ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మృతిరాలి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు 5000 ఆర్థిక సహాయం చేశారు.ఆయన వెంట గ్రామనాయాకులు, మాజీ సర్పంచ్ కొండ రవీందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి కొండా నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, రామకృష్ణారెడ్డి పోతుల రామ్ రెడ్డి, గరమోని బాలరాజు, గరమోని కొములయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ముదిరాజుల అభివృద్ధి కోసం భవన నిర్మాణం

నవతెలంగాణ - మదనాపురం

ముదిరాజుల అబివృద్ధి కోసమే భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం అన్నారు.మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో ఆదివారం భవన నిర్మాణంలో భాగంగా స్లాబుకు కమిటీ నిర్వహకులతో పూజలు చేయించి పనులను ప్రారంభించారు.సంఘంలోని వారందరికి అనువుగా ఉండే విధంగా సువి శాలంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు చింతకాయల శ్రీను, మాజీ అధ్యక్షులు వాకిట శ్రీను,నాయకులు కృష్ణయ్య,వెంకటన్న,చింతకాయల సత్యన్న, గుగ్గిళ్ళ కృష్ణయ్య,జాని తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో మేఘారెడ్డి ఆర్థిక చేయూత

నవతెలంగాణ -పెద్దమందడి

వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలోని మణిగిల్ల గ్రామానికి చెందిన మంద మన్నెమ్మ హార్ట్ ఎటాక్‌తో చనిపోయారు. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేఘారెడ్డి దృష్టికి తీసుకు వెల్లగా, మానవతా హృదయంతో స్పందించిన వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డిమృతిరాలి కుటుంబ సభ్యులకు ఐదువేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, రాఘవేందర్ రెడ్డి, రాఘవేంద్ర, వడ్డే వెంకటేష్, శివ, రాము, మెకానిక్ బాలపిరు, కృష్ణయ్య రత్నయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వీరనారి ఐలమ్మ



- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- సీపీఐ(ఎం) నాయకులు, అధికారులు , ప్రజా సంఘాల నాయకులు

వనపర్తి : తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లాకేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ మహిళల పౌరుషానికి ప్రతీక ఐలమ్మ అన్నారు. సమ్మక్క, సారక్క, రాణీ రుద్రమ, ఐలమ్మ వంటి వీర వనితలను స్మరించుకోవడం భవిష్యత్ తరాలకు తెలియజేయడం మన విధి అని మంత్రి చెప్పారు. వారి స్ఫూర్తితో ఎందరో మహిళలు తెలంగాణ ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించారని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వనపర్తి : సీటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న సిఐటియు జిల్లా కార్యాలయంలో సాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ . లక్ష్మి , సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ చాకలి ఐలమ్మ నిరుపేద కుటుంబంలో జన్మించి కుల వృత్తిని రజక వృత్తిని కాదని వ్యవసాయం చేస్తూ జీవించడం కంటగింపుగా శేషగిరిరావు పట్వారి ఉన్నది. వరంగల్ జిల్లా పాలకుర్తిలో కొండలరావు తో భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుంటే శేషగిరిరావు బెదిరిస్తే బెదిరకపోయేసరికి దేశముకు రామచంద్ర రెడ్డికి చెప్పి సాకలి ఐలమ్మ పంటను కోసుకుపోవాలని ఆ భూమిని ఆక్రమించాలని రాంచంద్రారెడ్డి యొక్క ప్రైవేట్ సైన్యం ద్వారా అనేక రకాల ఇబ్బందులు పెట్టడం జరిగింది. సాకలి ఐలమ్మ ఆంధ్ర మహాసభ సహాయంతో పట్టుదలతోన పంటను ఇంటికి చేర్చుకునే దానికి ప్రయత్నం చేసి విజయం సాధించిందన్నారు.ఈ కార్యక్రమంలో సీటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ ,జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, ఏ కృష్ణయ్య, సిఐటియు నాయకులు రాబట్టు, జి. బాలరాజు, జె .వి. స్వామి ,నాగేష్ ,బి. కృష్ణయ్య ,కెవిపిఎస్ నాయకులు గంధం గట్టయ్య, బిసన్న, కురుమ య్య, త దితరులు పాల్గొన్నారు.

వనపర్తి : పీడిత బలహీన వర్గాల కోసం పోరాట చేసినా రాకలి ఐలమ్మ ను పూర్తిగా తీసుకొని బీసీ మైనార్టీ వర్గాలు ఏకం కావాలని ప్రజల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి, విసునూరు రామచంద్రారెడ్డిని గడగడ లాడించిన వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ ముందున్న ఐలమ్మ విగ్రహానికి ఐక్యవేదిక ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ జీ. జె శ్రీను,ప్రజా గాయకుడు రాజారాం ప్రకాష్, పిసిసి మాజీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, ఆంజనేయులు, జాత్రూ నాయక్, పుల్లయ్య, రవి, కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించి మాట్లాడారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇకపైన అన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజా ప్రతినిధులు ప్రజలు ఏకమై అగ్రవర్ణాల ఆటలను ఆట కట్టించాలని ఆయన సూచించారు.

వనపర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అయిలమ్మ చరిత్ర అజరామరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే శ్రీరామ్, సిపిఐ మండల కార్యదర్శి దంగు కుర్మయ్య కొనియాడారు. పానగల్ మండలం కేతేపల్లి లో సిపిఐ ఆధ్వర్యంలో ఐలమ్మ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అక్షరాలు నేర్వని ఐలమ్మ ప్రజల కోసం తుపాకీ పట్టిందని,ఆమె ఆశయం గొప్పదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆ పోరాటాన్ని నేటితరం, ముఖ్యంగా మహిళలోకం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వీర వనిత ఐలమ్మ పోరాటంలో ప్రపంచ మహిళలోకానికే ఆదర్శప్రాయం అన్నారు. భూస్వాములు తన కుటుంబాన్ని హత్య చేసిన, తనపై అత్యాచారం జరిగినా వెనకడుగు వేయని ఆమె గుండె ధైర్యం గొప్పదన్నారు. సిపిఐ, ఏఐటీయూసీ, ఏ ఐ వై ఎఫ్ నాయకులు చిన్న నారాయణ, సంతోష్, కాకం కాశన్న, కుర్వ హనుమంతు, అంజి, మాల కుర్మయ్య, రామాంజనేయులు, చాకలి వెంకటస్వామి, మద్దిలేటి, బొక్కలమ్మ, శ్రీనివాసులు, హుస్సేన్, మాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ చూపుతూ ఆనాటి దేశ్ ముఖులు, రజాకార్ల గుండెల్లో భయం పుట్టించిందని, మహిళలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు అన్నారు. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే, మరోవైపు అమ్మ లాగా ఉద్యమకారులకు అన్నం పెట్టి ఆదరించిన మహనీయురాలని ఆమె అని పేర్కొన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ హాజరైనారు. సంఘ నాయకులు, అధికారులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళుల్పించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దేవరకొండ విజయ్ జిల్లా కోశాధికారి పాపన్న, గౌరవ సలహాదారులు పాలకొండ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఆంజనేయులు , టాచిన్ కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు జిజే శ్రీనివాసులు , లు అమృత సాగర్, శివయ్య ఆంజనేయులు, మాధవి, జీవిత, విజయ, రమేష్, కురుమూర్తి, రఫి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా, భవన నిర్మాణానికి ఆదివారం రోజు గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు ఎండి సర్దార్, గ్రామ రజక సంఘం అధ్యక్షులు ఎల్లయ్య భూమి పూజ చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చాకలి ఐలమ్మ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించడం వారి నిధుల నుంచి భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జె, రవీందర్ రెడ్డి పి , వెంకటేశ్వర్లు, పి రాజు, పి ,కుమార్ తదితరులు పాల్గొన్నారు

వీపనగండ : మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఆదివారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సిహెచ్ వెంకటయ్య, మురళి ,ఆశన్న, వెంకటేశ్వర గౌడ్, బత్తుల రాముడు, ఈశ్వర్, నవీన్, గ్రామ రైతులు ఎస్ వెంకటయ్య, రవీందర్ రెడ్డి, ఎస్ వెంకట స్వామి, క్యాతం కురుమయ్య, ఆంజనేయులు, రాముడు చిన్న ఉషన్న, నరసింహ, నాగన్న పాల్గొన్నారు

పెబ్బేరు : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి ఆశయా సాధనకు కృషి చేస్తామని తెలిపారు. నివాళులర్పించిన వారిలో టౌన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రజక నరసింహ, సత్యనారాయణ, సహదేవుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్రమెని రాములు యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,టౌన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గంధం సునీల్,గౌని యుగంధర్ రెడ్డి,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్వాల సాయి తేజ గౌడ్, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు గంధం అంజి, రాజు గౌడ్,చంద్రుడు,రాజు, కాశీం, బిజెపి నాయకులు సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి : మండలం ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామ వాస్తవ్యులైన ఓరుగంటి మల్లమ్మ, సాయిలు దంపతులకు ఐలమ్మ జన్మించింది. పదకొండు సంవత్సరాల చిన్న వయస్సులోనే పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మకు ఆమె తల్లిదండ్రులు వివాహం జరిపించారు. వివాహం అయిన తరువాత ఐలమ్మ పేరు చిట్యాల ఐలమ్మగా మారింది.

వనపర్తి : భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన అగ్ని కనిక చాకలి ఐలమ్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ జిల్లా ఆఫీసులో చిట్యాల ఐలమ్మ 38 వ వర్ధంతి సందర్భంగా ఎం.డి జబ్బర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జబ్బర్ మాట్లాడుతూ ఐలమ్మ 1895లో వరంగల్ జిల్లా కిష్టాపురంలో చాకలి కుటుంబంలో ఓరుగంటి మల్లమ్మ సాయిలు దంపతులకు జన్మించారు 11 ఏళ్ల వయసులోనే పాలకుర్తి కి చెందిన చిట్యాల నరసయ్య తో పెళ్లయింది వారి కులవృత్తి బట్టలు ఉతకడం వృత్తి మాన్యంగా లభించిన నాలుగు ముళ్ళ భూమి సాగు చేయడం వాళ్లకు బతుకుదెరువు మార్గాలు వారికి ఐదుగురు సంతానం ఒక కూతురు పుట్టిందన్నారు. పెద్దవాళ్ళు అవుతుంటే పాలకుర్తి అనుకుని మల్లంపల్లిలో ఉత్తమ రాజు కొండ రావు అనే కరుణపుదొర దగ్గర 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేయడం మొదలుపెట్టారు పెద్ద కొడుకు ఇద్దరితో కలిసి భూమి సాగు చేస్తూ ఐలమ్మ దంపతులు వ్యవసాయానికి సొంత నాగళ్ళు ఏర్పరచుకొనటమే కాక నలుగురు జీవిత గాలను పెట్టుకుని మరింత భూమిని సాగుచేసుకునే స్థితికి ఎదిగారు కొంత బంగారం కూడా సంపాదించుకున్నారు 1930 నుండి నైజం ప్రభుత్వం విద్య అభివృద్ధి వ్యాపార ప్రయోజనాలు మొదలైన లక్ష్యాలతో పనిచేస్తున్న ఆంధ్ర మహాసభ 1940 నాటికి ఆర్థిక రాజకీయ అంశాలను బోధించే స్థాయికి వచ్చింది ఆంధ్ర మహాసభ సత్యం కేసులో నిర్బంధంలో ఉన్న వారి కోసం న్యాయపోరాటం చేయటం, ఐలమ్మ పొలంలో పంట కోసుకొని పోవటానికి పంపించి విసునూరి రామచంద్రారెడ్డి చేసిన ప్రయత్నాన్ని తిప్పి కొట్టడం అనే రెండు కార్యక్రమాలను తీసుకొని విజయం సాధించిందన్నారు. చివరి రోజుల్లో మనమరాలు ఇంట్లో జీవిస్తూ సెప్టెంబర్ 10 1985 లో తుది శ్వాస విడిచారు.ఈ పరిస్థితుల్లో ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల నుంచి మణిపూర్ వరకు దేశమంతట భూమికోసం ఉనికి కోసం ఐలమ్మ వారసులు అనేకమంది ఆరా దశలో పోరాటంలో ఉన్న ఐలమ్మ ఆశయాలు సాధిస్తామని అన్నారు కార్యక్రమంలో సాయి లీల, నందిమల్ల రాములు, గోపాలకృష్ణ, ఖలీల్, సుగుణమ్మ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.













మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు



పెద్దమందడి : వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ మేఘరెడ్డి క్యాంపు కార్యాలయంలో పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన యువకులు, పెద్దలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ పాలనలో దగా పడ్డామని ఎక్కడ కూడా ఎవ్వరికీ ఎలాంటి న్యాయం జరగలేదని కేవలం బిఆర్ఎస్ నాయకులు మాత్రమే బాగుపడ్డారు తప్ప నిరుపేదలను నిరుపేదలు గానే మిగిలిపోయారని వాపోయారు. తెలంగాణ పాలనపై విసుగు చెందిన తాము నేడు మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీతో ఉంటూ పార్టీ బలోపేతానికి పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మాజీ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యరెడ్డి, తిరుపతిరెడ్డి గ్రామ నాయకులు వెంకటయ్య, తిరుపతిరెడ్డి, శివ, వెంకటేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మనది లౌకిక వ్యవస్థ మత వివక్షతకు లేదు

- నవతెలంగాణ 8వ వార్షికోత్సం సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



లౌకిక ప్రజాస్వామిక వ్యవస్థ మన దేశంలో అమలవుతోంది. అన్ని మతాలకు సమానమైన హక్కులు ఉన్నాయి.లౌకిక వ్యవస్థలో ప్రతి మతాన్ని గౌరవించాలని రాజ్యాంగం చెబుతోంది. ఇదే సమయంలో సనాతన ధర్మం పేరుతో ఉదయనిధి అన్న కామెంట్లు రాజ్యాంగానికి లోబడి చేసినవే. ఎవరి నమ్మకాలు వారికున్నాయి. ప్రతి అంశం మీద ప్రశ్నించే హక్కు భారత పౌరునికి ఉంది. అభిప్రాయ బేదాలు ఉంటే చట్టాలు, న్యాయస్థానాలలో పరిష్కారం చేసుకోవాలి తప్ప కాల్చుతాం చంపుతాం అంటూ మాట్లాడటం అప్రజాస్వామికం అవుతోంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన సమయం అసన్నం అయ్యిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. నవతెలంగాణ 8 వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం ప్రమాధంలో పడిందని పలువురు మాట్లాడుతున్నారు నిజమేనా ?

జబ్బార్ : బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సొంత ఎజెండాతో ముందుకు వెల్తున్నారు. ముఖ్యంగా సనాతన ధర్మం పేరుతో మరోసారి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నారు. కులం, మతం, చాతుర్వర్ణ వ్యవస్థ పెత్తందారి తనం మళ్లీ తిరిగి అమలు చేయాలని చూస్తున్నారు.

నవ : సనాతన ధర్మంపై మాట్లాడిన వారిని కాల్చివేయాలని బిజేపి నాయకులు అంటున్నారు కదా ?

జబ్బార్ : అది సరైన పద్దతి కాదు. ఏ అంశం మీదనైనా మాట్లాడే హక్కు మన రాజ్యాంగం ఇచ్చింది. రాజ్యాంగానికి లోబడి ఏవరైనా మాట్లాడాలి. ఏదైనా విధానాన్ని విబేదిస్తే.. న్యాయ స్థానాలు చట్ట సభలలో పరిష్కారం చేసుకోవాలి.

నవ : ముఖ్యంగా బీజేపీ ఇటువంటి విధానాలు ఎందుకు ముందుకు తెస్తుంది.

జబ్బార్ : బీజేపీ మతాన్ని ముందు పెట్టి రాజకీయాలు చేస్తుంది. ముఖ్యంగా రెండు మతాల మద్య విభజన రేఖలు గిసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోంది. గుజరాత్‌లో అల్లర్లు, మణిపూర్‌లో జరిగిన హింస అందులో బాగమే. గుజరాత్ అల్లర్ల విషయంలో కోర్టు య2500 పేజీల జడ్జిమెంటు ఇచ్చే సమయంలో న్యాయమూర్తినే చంపించారు. నిందితులనే నిర్దోషులగా విడుదలయ చేశారు. అందుకే భారత మేదావులు, ప్రజాస్వామిక వాదులు ప్రతి ఒకరు బిజేపి చర్యలను ఖండించాలి. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నం అయ్యింది.

నవ : జమిలి ఎన్నికలపై మీ అబిప్రాయం ఏమిటి ?

జబ్బార్ : 1952లో 1967లోనూ.. జమిలి ఎన్నికలు జరిగాయి. వివిధ కారణాల చేత మార్చినారు. జమిలి ఎన్నికలనేవి సరికాదు. జమిలి ఎన్నికలు జరిగితే రాష్ట్రాలలో ప్రభుత్వాలు పడిపోతే అక్కడ తిరిగి ఎన్నికలు జరగాలి కదా పార్లమెటు ఎన్నికలు జరిగితే... రాష్ట్రాలకు ఎన్నికల సమయం రాదు. ప్రభుత్వాలు రద్దు అయినా.. సభ విశ్వాసం కోల్పోయినా.. జమిలి ఎన్నికలకు అంతరాయం కల్గుతోంది. అందుకే మన దేశంలో జమిలి ఎన్నికలనేవి సరికాదు. ఎన్నికల సమయంలో ప్రజల దృష్టిని మళ్లించడానికే జమిలీ విధానం ముందుకు తెస్తున్నారు.

నవ : మోడి అధికారంలోకి వచ్చిన పాలన ఎలా ఉంది ?

జబ్బార్ : మోడి అధికారంలోకి వచ్చిన వివాధాలు తప్ప పరిష్కారం లేవు. దరిద్రం పెరిగింది. ఎన్నికల్లో లాభ పడటానికి మణిపూర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్, పెద్దనోట్ల రద్దు, పౌరసత్వ బిల్లు రైతు చట్టాలు ఇలా ఏవి తెచ్చినా...ప్రజలకు ఒరిగేందేమి లేదు.

నవ : బీజేపీ లక్ష్యం ఏమిటి ?

జబ్బార్ : మన దేశంలో హిందూ మత రాజ్యాంగా ఏర్పాటు చేయాలని కలలు కంటున్నారు. ఇది ఎన్నటికీ సాధ్యం కాదు. ముఖ్యంగా పెడరలిజాన్ని ద్వంసం చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజాస్వామిక శక్తులు ఏకం అయ్యి మత మౌడ్య విధానాలను వ్యతిరేకించాల్సిన సమయం వచ్చింది.

నవ : ప్రజలకు మీరిచ్చే సూచనలు ఏమిటి

జబ్బార్ : ఇక్కడ మతం పేరుతో హింసలకు చేసే.. చరిత్ర హీనులుగా మారుతారు. మతోన్మాదం ఓడించడానికి మనం ముందుకు కదలాలి.సెక్యులర్ విధానాన్ని మనం బలోపేతం చేయాలి. మనుగోడులో మనం చూశాం. లౌకిక శక్తులు ఏకం అయితే మతం అనే మత్తును మనం నిర్మూలన చేయవచ్చు.

ఎమ్మెల్యే సహకారంతోనే అభివృద్ధి: జడ్పిటిసి కృష్ణయ్య

నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతోనే మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని జడ్పీటీసీ మహానంది కృష్ణయ్య తెలిపారు.మదనాపురం మండల అభివృద్ధి అంశాలపై ఆదివారం నవతెలంగాణతో మాట్లాడారు.ప్రజల అభిప్రాయం కోరకు ఎంఎల్ఏ ఆల ప్రత్యేక చొరవ తీసుకుని మదనాపురం మండల ప్రత్యేక ఏర్పాటుకు కృషి చేశారన్నారు.మండలంలోని 17 గ్రామాల అభివృద్ధికి అనేక నిధులతో పాటు ప్రభుత్వ పథకాలు అమలు అన్ని సౌకర్యాలతో రూపుదిద్దుకునేటట్లు అండగా నిలబడ్డారని కొనియాడారు.ప్రభుత్వం అందించే ఫలాలను ప్రజలకు చేరవేస్తూ ,ధైర్యాన్ని కల్పించారన్నారు.పార్టీలకతీతంగా అందరికి సహకరించి ప్రజలందరి మన్ననలు పొందుతున్న ఒకే వ్యక్తి ఎంఎల్ఏ ఆల వెంకటేశ్వర్ రెడ్డి అని సూచించారు.గత ప్రభుత్వాల్లో అబివృద్ధి కుంటు పడిందని ప్రజల సంక్షేమాన్ని ఏ నాయకుడు కోరుకోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దేవరకద్ర నియోజకవర్గాన్ని ఆల వెంకటేశ్వర్ రెడ్డి సస్యశ్యామలంగా తీర్చిదిద్దారన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించండి

నవతెలంగాణ- పెబ్బేరు

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశానుసారం ఆదివారం పెబ్బేరు పట్టణ పరిధిలోని 1 వ వార్డ్(అంబేద్కర్ నగర్)లో ప్రతి ఆదివారం 10 గంటలకు 10 నిమిషాలకు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి తెలిపారు. సందర్భంగా చైర్-పర్సన్ వార్డ్ అంత తిరుగుతూ మురికికాల్వలను శుభ్రం చేయించడం, రహదారులను శుభ్రం చేయడం,యాంటీ లార్వా స్ప్రే మరియు బ్లీచింగ్ పౌడర్ మురికి కాల్వలో చల్లడం వంటి పలు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్-పర్సన్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల వల్ల ప్రబలే విష జ్వరాల బారిన పడకుండా మురికి కాలువలను,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా చూసుకోవాలని కోరారు.





తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ పంపిణీ

కందనూలు : జిల్లా కేంద్రంలో జిల్లా క్రీడాగ్రౌండ్‌లో ఆదివారం తైక్వాండో విద్యార్థులకు కలర్ బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ చెందిన విద్యార్థులు పుంసే, పంచెస్, కిక్స్, స్టాండ్స్ వంటి వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి విద్యార్థులు బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు. ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థులు శాన్విక, భవిష్య, అఖిల్, ఎల్లో వన్ బెల్ట్ సాధించిన విద్యార్థులు వరుణ్ తేజ్, లోహిత, తన్విక, హృతిక్, రాజ్, గ్రీన్ బెల్ట్ సాధించిన విద్యార్థులు అద్విక్ రెడ్డి, కృతి యాదవ్, బాలాదిత్య యాదవ్, మోహన్, గ్రీన్ వన్ బెల్ట్ సాధించిన విద్యార్థులు అంబిక, అనుదీప్, లక్ష్మీ ప్రసన్న, బ్లూ బెల్ట్ సాధించిన విద్యార్థులు సాయి సుధృతి, రామ్ నందన్, గౌతమ్, రెడ్ వన్ బెల్టు సాధించిన విద్యార్థులు వెన్నచర్ల డి.మహేష్, వెంకటస్వామి ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో ట్రెజరర్ మాస్టర్ స్వాతి మాట్లాడుతూ ఆటలతోపాటు తైక్వాండో (కరాటే) వంటి క్రీడలు ప్రతి ఒక్కరు నేర్చుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు నేర్చుకోవాలి నేర్చుకోవడం వల్ల అమ్మాయిలు తనకు తాను రక్షించుకోవడం సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడం చాలా అవసరమన్నారు. దేశంలో ఏదోచోట అమ్మాయిలపై దాడులు జరుగుతున్నాయన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల దుండగులపై ప్రతి దాడి చేయవచ్చని, అమ్మాయిలు కరాటే నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. జిల్లా తైక్వాండో జర్నల్ సెక్రెటరీ మాస్టర్ రవికుమార్, జిల్లా తైక్వాండో ట్రెజరర్ మాస్టర్ స్వాతి చేతుల మీదుగా విద్యార్థులకు బెల్ట్, సర్టిఫికెట్ అందజేశారు.

చినుకు పడితే చాలు రాకపోకలకు ఇబ్బంది



బిజినేపల్లి : మండలంలోని ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుడ్లనర్వ గ్రామంలో పాలెం నుంచి గుడ్లనర్వకు వచ్చే రహదారి మొత్తం బురదమయమై రాకపో గాలకు ఇబ్బందిగా ఉంటుంది. అలాగే పాఠశాలకు వెళ్లే విద్యార్థులు నడవ టానికి, అలాగే బైకులపై పోయే ప్రయాణికులకు ఇబ్బందులు కలిగి ప్రమాదాలకు దారితీస్తుందని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు లేట్ల బాలస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రామగుల్ల మన్యం ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి రహదారిపై మట్టి వేయించాలని కోరారు. అదేవిధంగా నీరు నిలవకుండా చూడాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలెం నుండి గుడ్లనర్వకు రాత్రిపూట రావడానికి భయంగా ఉంటుందని కాబట్టి కట్టపై లైట్లను ఏర్పాటు చేయాలని వారు కోరారు.

ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదు



బల్మూరు : అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కా రం చేయాలని గత 45రోజుల నుంచి ప్రభుత్వానికి అనేక రూపాల్లో నిరసనలు తెలియజేస్తూ వస్తున్న ప్రభుత్వం పట్టించుకోని ఎడల హక్కుల కోసం ఉద్యమం చేయాలని సమ్మె బాట పడుతుంటే ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులను, ఆయాలను, సమ్మె చేయకుండా అడ్డుపడుతూ బెదిరింపులకు గురి చేయ డం సరైన విధానం కాదని సీఐటీయూ మండల నాయకులు శంకర్ నాయక్ అన్నా రు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ప్రకారం హక్కుల కోసం ఉద్యమించాల ని ఉన్న హక్కులను భంగం కలిగించే విధంగా పాలకులు పరిపాలన చేయడం దుర్మార్గమన్నారు. ఎన్ని విధాలుగా అయినా సమ్మెను విచ్చినం చేసే కుట్ర చేసిన భగ్నం చేయకుండా ప్రభుత్వంపై తిరగబడతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ జీవోలు జారీ చేస్తున్న ప్రభుత్వం అంగన్వాడీల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పట్ల తక్షణమే స్పందించి పరిష్కారం చేయాలన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం



కందనూలు : నాగర్‌కర్నూల్ క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ బీసీ కాలనీకి చెందిన ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న సాయి పల్లవికి రూ.2లక్షల సహాయం అందించారు. మొదటి సంవత్సరం లక్ష ఇరవై వేలు మొత్తం రూ.3,20,000 సహాయం క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధి చిత్తనూరు భాస్కర్ ఈ అమ్మాయి నాలుగు సంవత్సరాలు చదివించడానికి దత్తత తీసుకొని రెండు సంవత్సరాలకి రూ.3,20,000 చెల్లించడం అభినందనీయమైన విషయమని వ్యవస్థాపక అధ్యక్షుడు వాసా రాఘవేందర్ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లక్ష్మీ రాఘవేందర్, నాగర్‌కర్నూల్ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్రప్రతినిధి ప్రసాద్, జిల్లా ప్రతినిధి సంబు శ్రీను పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలి



నవతెలంగాణ-కోడేరు

మండలంలోని ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు దురెడ్డి రఘువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యే విజయఢంకా మోగించబోతున్నారని ధీమా వ్యక్త చేశారు. ప్రతి కార్య కర్త కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేయాల న్నారు. ప్రతి కార్యకర్తతో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి సమస్యపై ఆరాతీసి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా అభివృద్ధిపై వెనకడు గు వేసేది లేదన్నారు. సీఎం కేసీఆర్ తలపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట స్వామి, మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్, రైతు సమితి మండల అధ్యక్షుడు జగదీశ్వర్ రావు, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, పవన్ కుమార్ రెడ్డి, ఆది కొమ్ము దానయ్య, యాప చెట్టులాలు, మిద్దె రాజు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

బిజినేపల్లి : మండలంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సహకారంతో 1వ వార్డులో హనుమాన్ కాలనీలో ఎస్‌డీఎఫ్ నిధులతో రూ.13.20లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైపులు నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గంగనమని కురుమయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముద్దం పులేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ ఊరుకొండ సుమలత రఘుబాబులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాభివృద్ధి లక్ష్యంగా గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మించామన్నారు. గ్రామాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ పనులకు సహకరించిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంగన మోని కురుమయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రమణ గౌడ్, రాములు, శివ యాదవ్, కో-ఆప్షన్ నెంబర్ జాంగిర్ నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు



పరుగో.. పరుగు.. పలకరింపుల జోరు

- సందర్భం ఏదైనా కలవాల్సిందే
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ
- గ్రామాల్లో ఎన్నికల ప్రచార సందడి

నవతెలంగాణ-బల్మూరు

మండలంలో వచ్చే ఎన్నికల నాటికి ఎట్టి పరిస్థితుల్లో పట్టు సాధించాలని రాజకీయ నాయకులు కంకణ బద్ధులైనట్టుంది. కాంగ్రెస్‌కు కంచుకోట బల్మూరు అంటూ నాటి నుంచి నేటికి మార్పు రాలేదని కాంగ్రెస్‌కు ప్రజలలో అభిమానం అలాగే ఉందని ధీమా వ్యక్తం చేస్తుండగా.. గతంలో కంటే బీఆర్ఎస్ మండలంలో పట్టు సాధించిందని ఇంకా పెద్ద ఎత్తున మార్పు చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. ఇందులో భాగంగానే ఒకరిని మించి ఒకరు ప్రచారంలో పోటీ పడుతున్నారని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా పార్టీ నుండి ఇంత వరకు ప్రచారానికి సంబంధించి గాని ఎలాంటి నిర్ణయాలు పార్టీ నిర్ణయించలేదని కామ్యూనిస్టులు చెబుతుండగా.. బహుజన లెఫ్ట్ పార్టీ, డీఎస్పీ పార్టీలు సమావేశాలకు గ్రామాలు తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నాయి. గ్రామాలలో ప్రస్తుతం నెల కొన్న పరిస్థితులపై కథనం.. సహజ మరణమా.. రోడ్డు ప్రమాదమా, అకస్మాత్తుగా మరణించారా, ప్రమాదవశాత్తు మరణించారా.. ఆత్మహత్య అనేవి సంబంధం కాకుండా పరామర్శకు వెళ్తున్న సంఘటనలు ఒకవైపుండగా.. పెళ్లిళ్లు.. శుభ కార్యాలు పుట్టు పంచే, పుట్టినరోజు, గృహప్రవేశం.. లాంటి కార్యక్రమాలే కాకుండా గుడులకు వెళ్లడం, విరాళాలు ఇవ్వడం, పూజలు చేయడం, ప్రారంభోత్సవాలు చేయడం కొత్త వాటికి నిర్మాణాలు హామీలు ఇవ్వడంతో పాటు, పండుగ ఉత్సవాలైన బోనాలు.. తీజ్ ఉత్సవాలలో పాల్గొనడం బోనమెత్తడం వంటి కార్యక్రమాలలో ఆయా పార్టీల నాయకులు వారి సతీమణులు పాల్గొంటూ.. 'కావేవి నాయకుల పలకరిం పులకు అనర్హం' అన్న చందంగా మండలంలో పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆయా సందర్భాలలో గ్రామాలకు వెళ్తూ పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పు అభినందిస్తూ వారితో ఫోటోలు దిగి పార్టీ గెలుపుకు కృషి చేయాలని హామీలు తీసుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీలలో చేరేవారు సొంత పార్టీ వారే మళ్లీ కండువాళ్ళ కప్పుకుంటున్నారని ఇరు రాజకీయ పార్టీల వారు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం కూడా సహజమైపోయిందని ఆయా గ్రామాల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ ఒకరిని మించి ఒకరు పార్టీలో చేరుతున్నారని హల్చల్ చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శిస్తున్నారు. పార్టీల్లో చేరేవారు కొద్దిమంది అయితే వందల్లో చెప్పుకుంటూ ఒకరిని మించి ఒకరు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గం కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయినప్పటికీ నియోజకవర్గంలోని బల్మూరు మండలంపై నాయకులు ఎక్కువ మొత్తంలో తిరుగుతూ ప్రచారం నిర్వహించడం ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒకరిని మించి ఒకరు వివిధ కార్యక్రమాలకు హాజరవుతూ పోటాపోటీగా పాల్గొంటూ తమ సత్తాను చాటుకుంటున్నారంటున్నారు. కాంగ్రెస్ నాయకులు వెళ్లి పలకరించగానే మళ్ళీ వెంటనే బీఆర్ఎస్ నాయకులు పలకరించడం వంటి కార్యక్రమాలలో బిజీగా ఉన్నారని చర్చించుకుం టున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శించుకుంటూ వాట్సప్ గ్రూపులలో విమర్శించుకుంటున్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని మళ్లీ వస్తే వెనక్కి నెట్టేస్తారని కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరో తెలుసుకోలేదని అభ్యర్థులను ఇంకా ఖరారు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు వాట్సాప్ గ్రూపులో విమర్శిస్తుండగా.. బీఆర్ఎస్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నానని కుటుంబీకులు మాత్రమే లబ్ధి పొందారని అచ్చంపేటలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన సొంత ఉపయోగానికి నియోజకవర్గ ప్రజలను వాడుకున్నారని ఎలాంటి అభివృద్ధి చేయలేదని ప్రజలపై తీవ్ర విమర్శలు, దాడులు చేశాడని ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు చేసుకుంటున్నారు. గ్రామాలలో ఇరు పార్టీల నాయకులు అప్పుడే ఎన్నికల వాతావరణం సృష్టించి ఎన్నికల ప్రచారంలో తమ సత్తాను చాటుకుంటున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఏ చిన్న కార్యక్రమానికైనా నాయకులు పాల్గొని హడావిడి చేస్తూ సమావేశాలు ఏర్పాటు చేస్తూ వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించాలని కోరుతున్నారని గ్రామాలలో ఎన్నికల ప్రచార సందడి నెలకొల్పుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.





ఘనంగా ఐలమ్మ వర్ధంతి





కందనూలు : భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో భూస్వాములపై అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఐలమ్మ 38వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, మండల కార్యదర్శి అశోక్, కాశన్న, వెంకటయ్య, నిరంజన్, రాములు, బాల రాజు, సత్యనారాయణ, నరేందర్ పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గాంధీ పార్కులో ఐలమ్మ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్, సీఐటీయూ నాయకులు రాములు, హుస్సేన్, యాదగిరి, జాకీర్, హుస్సేన్, అంజనమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఐలమ్మ ధైర్యం, తెగువ చూపుతూ ఆనాటి దేశ్ ముఖులు, రజాకార్ల గుండెల్లో భయం పుట్టించిందని నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్ అన్నారు.





ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే, మరోవైపు అమ్మలాగా ఉద్యమకారులకు అన్నం పెట్టి ఆదరించిన మహనీయురాలని ఆమె పేర్కొన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి, పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జీ, రాష్ట్ర, జిల్లా రజక సంఘాల నాయకులు, ప్రతినిధులు, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చాకలి ఐలమ్మ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ ఛైర్మెన్ నర్సింహ గౌడ్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ తులసీరాం నాయక్, పట్టణ అధ్యక్షులు పులిజాల రమేష్ పాల్గొన్నారు.

నైజాం తొత్తు మధ్యయుగాల భూస్వామ్య వ్యవస్థ ప్రతినిధి నరరూప రాక్షసుడైన విసునూరు రామచంద్రారెడ్డిని బెదిరించిన మట్టి మనిషి చాకలి ఐలమ్మ నీ కాళ్ళ మొక్కుతా దొర నీ బాంచన్ దొర అన్న తెలంగాణ రైతు కూలీ బిడ్డలు ఆ దొరలకు వ్యతిరేకంగా గుతపలు, ఒడిసెలు, తుపాకులతో తిరగబడ్డారని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల అన్నారు. అచ్చంపేట పట్టణంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలదండ వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లేష్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శంకర్ నాయక్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.లక్ష్మణ్, ఆశ యూనియన్ నాయకులు రజిత, లక్ష్మి పాల్గొన్నారు.

వంగూరు : మండలంలో వివిధ గ్రామాలతో పాటు రంగాపూర్ గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేకల కృష్ణయ్య అధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు అంకు సురేందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ సర్పంచ్ ఝాన్సీ రాణి, మండల వైస్ ఎంపీపీ సంధ్యా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనంద్ రెడ్డి. గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్, గ్రామం ఉప సర్పంచ్ రాజు, వార్డ్ మెంబర్స్ నాగరాజు, మల్లయ్య, ఒరే లక్ష్మయ్య, సీపీఐ(ఎం) నాయకులు ఆంజనేయులు, నాగయ్య, గ్రామరజక సంఘం అధ్యక్షులు బొందయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి జంగయ్య, మేకల పాండు, చిన్న జంగయ్య, పెద్ద జంగయ్య, బాలరాజు, బాలస్వామి పాల్గొన్నారు.



బిజినేపల్లి : భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం చేసిన గొప్ప యోధురాలు చాకలి ఐలమ్మ అని ఎంపీపీ పుష్పాల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ గోవిందు, లావణ్య నాగరాజు కొనియాడారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్ర హం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిక్కొంద్ర రాములు, వార్డు మెంబర్లు రవీందర్ రెడ్డి, దండు అరుణ, శంకర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గోవిందు. శ్రీనివాసులు. రజక సంఘం సభ్యులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏపీ.మల్లయ్య కోరారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, గోపాల్, బీజేపీ నాయకులు దుర్గాప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, బీసీ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం మురళి

కందనూలు : విద్యా శాఖలో సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం మురళి ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులు రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు మినిమం టైం స్కేలు అమలు చేయాలనే డిమాండ్లతో ఆందోళన నిర్వహిస్తున్న సర్కార్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం చాలా విచారకరమన్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష పరిధిలో మొత్తం 27,168 పోస్టులు ఉండగా దాంట్లో 25,728మంది కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారని, మిగిలిన ఉద్యోగులు 1890మంది ఔట్సోర్సింగ్ పద్ధతిలో కొనసాగుతున్నారన్నారు. వీరంతా రాష్ట్రస్థాయి నుంచి స్థానిక స్కూలుస్థాయి వరకు పనిచేస్తున్నారన్నారు. విద్యాభివృద్ధిలో కీలకంగా పని చేస్తున్నారన్నారు. అలాంటి ఉద్యోగులు దాదాపు సమగ్ర శిక్ష పరిధిలో వివిధ హెూదాలో 15ఏళ్ల నుంచి ప్రాజెక్టులో పని చేస్తున్న వీరికి జీతం 11వేల నుంచి 25వేల వరకు ఉండగా అత్యధిక మందికి 19,500 వరకు ఉందని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని, దాదాపు 15ఏళ్ల నుంచి సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పని చేస్తున్న ఎలాంటి వసతులు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించి ఇప్పటికీ సుమారు 6వేల మందిని రెగ్యులర్ చేసిందన్నారు. కేంద్ర ప్రాజెక్టు అయినా సెర్ప్ వెలుగులో పనిచేస్తున్న సిబ్బందిని ఏ విధంగా అయితే రెగ్యులరైజ్ చేసిందో ఆ విధంగా సమగ్ర శిక్ష ప్రాజెక్టుల్లో పని చేసే ఉద్యోగులను కూడా రెగ్యులరైజ్ చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో పాత కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేస్తున్న విద్యా శాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రిలే నిరాహార దీక్ష 7వ రోజు చేస్తున్న దీక్షకు కూచుకుల్లా రాజేష్ రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లక్ష్మీ రాఘవేందర్, నాగర్‌కర్నూల్ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రతినిది ప్రసాద్, జిల్లా ప్రతినిధి సంబు శ్రీను, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, తెలకపల్లి జడ్పీటీసీ సుమిత్ర, కౌన్సిలర్ శ్రీనివాసులు, కృష్ణరెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ హరీష్‌గౌడ్, మహేష్, భరద్వాజ్‌గౌడ్, మణిదీప్, ఐఎన్‌టీయూసీ మండల ప్రెసిడెంట్ రాము, శంకర్ రెడ్డి, మసూమ్, శ్రీను పాల్గొన్నారు.



పబ్లిక్ క్లబ్ అధ్యక్షునిగా సతీష్ కుమార్ ఎన్నిక



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

ఆదివారం నిర్వహించిన అచ్చంపేట పబ్లిక్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికల్లో గతంలో అధ్యక్షునిగా పనిచేసిన దామోజీ సతీష్ కుమార్ ప్యానల్ భారీ ఓటింగ్‌తో తిరిగి ఎన్నుకోబడింది. 242మంది సభ్యులకు గాను 217మంది సభ్యులు పాల్గొని దమ్మోజి సతీష్ కుమార్‌ను అధ్యక్షునిగా మరోమారు భారీ మెజార్టీతో అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టారు. అధ్యక్షునిగా దామో జీ సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా జే.శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా పోకల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా కందికొండ శ్రీధర్, సహాయ కార్యదర్శిగా ఎంఏ.కాలిక్ ఎన్నుకోబడ్డారు.

యూరియా కొరత సృష్టించి.. అధిక ధరలకు విక్రయాలు...!

అచ్చంపేట : అచ్చంపేటలో వివిధ ఫర్టిలైజర్ షాపులలో బస్తాలను అధిక ధరలకు అమ్ముతూ వ్యాపారులు రైతులను దోచుకుంటున్నారు. ఫర్టిలైజర్ షాపులలో స్టాక్ బోర్డులను అమలు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. శనివారం వర్షం కురవడంతో యూరియా బస్తాలు కొనుగోలుకు రైతులు ఫర్టిలైజర్ షాపులకు వెళ్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ఫర్టిలైజర్స్ వ్యాపారులు యూరియా అందుబాటులో లేదని చెప్పి బ్లాక్‌లో ఒక యూరియా బస్తా (45కేజీలు) 260రూపాయలు విక్రయించవలసి ఉండగా 350 రూపాయలకు విక్రయిస్తున్నారని రైతులు చెబుతున్నారు. కొన్ని షాపుల యజమానదారులు తను పెట్టుబడి ఇచ్చిన రైతులకు మాత్రమే యూరియా విక్రయిస్తున్నారనీ, సొంతంగా పెట్టుబడి పెట్టి సాగు చేసుకుంటున్నా రైతులకు ఫర్టిలైజర్ వ్యాపారులు యూరియా విక్రయించడం లేదని రైతుల ఆరోపిస్తున్నారు. సూర్య బస్తాలను అధిగ ధంకు విక్రయిస్తున్నప్పటికీ పట్టించుకోవాల్సిన వ్యవసాయ అధికారులు ఉంటున్నారని వివిధ గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు వేరే మార్గం లేక అవసరానికి యూరియాను 350 రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. రాయచడి గ్రామానికి చెందిన లక్ష్మయ్య అనే రైతు ఆదివారం పట్టణంలోని పద్మాలయ ఫర్టిలైజర్ షాపుకు వెళ్లి యూరియా కావాలని అడిగారు. షాపు యజమాని యూరియా అందుబాటులో లేదని తెలిపినట్లు రైతు తెలిపాడు. యూరియా 678 బస్తాలు ఉందని స్టాక్ బోర్డులో చూపిస్తున్నారు. లేదని ఎందుకు చెప్తున్నావని రైతులు ప్రశ్నించగా.. మేము 10 రోజుల నుండి షాపు తెరవలేదు అందుకు స్టాకు వివరాలు అలాగే ఉన్నాయని షాపు యజమాని చెప్తున్నారని కొందరు రైతులు నవ తెలంగాణకు తెలిపారు. అచ్చంపేటలో రైతు ఫర్టిలైజర్ డీలర్లు కుమ్మక్కై యూరియా కొరతను సృష్టిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు కూడా కాగితంపై రాసిస్తున్నట్లు కొందరు రైతులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అచ్చంపేటలో యూరియా కొరతను లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.



ఎమ్మెల్యే సహకారంతోనే అభివృద్ధి



నవతెలంగాణ-కోడేరు

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతోనే నియోజకవర్గ అభి వృద్ధి సాధ్యమని సర్పంచ్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రం లో కొన్ని కాలనీలలో రోడ్లపై గల గుంతలలో ఎమ్మెల్యే సహకారంతో డస్ట్ వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎక్కడ కూడా పారిశుద్ధ్య లోపం సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

నవతెలంగాణ 4
జోగులాంబ గద్వాల
సోమవారం 11 సెప్టెంబర్ 2023

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మున్సిపాలిటీలలో పనిచేయుచున్న కాంటాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపల్ కార్మికుల అడ్డాల దగ్గరికి వెళ్లి కార్యక్రమాల వివరాలను కార్మికులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండవ పీఆర్సీ కమిషన్ సిఫారసు చేయబోయే ఐఆర్ (మధ్యంతర భృతి)ని మున్సిపల్ కాంటాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు చెల్లించాలని, కేటగిరిలవారీగా వేతనాలు చెల్లించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్లు మున్సిపల్ కార్మికులకు తెలంగాణలో రూ. 21000/-ల వేతనాన్ని చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలను కార్మికుల ఖాతాలో వెంటనే జమ చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల లో జరిగే వివిధ దశలవారి ఆందోళనలు, పోరాటాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 11న సోమవారం మున్సిపల్ చైర్మన్ కు కమిషనర్‌కు వినతి పత్రాల అందజేత, 12 న ఎమ్మెల్యేల ఇండ్ల వద్ద ధర్నా, వినతి పత్రాల అందజేత, 15న మంత్రులకు సామూహిక వినతి పత్రాలు అందజేత,16నుంచి 20 వరకు కార్మికుల నుంచి సంతకాల సేకరణ. 20నుంచి 30వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే జీపు జాతా ముగింపు సందర్భంగా హైదరాబాదులో జరిగే సభకు కార్మికులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ గద్వాల అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి ఆటో నరసింహులు, యూనియన్ నాయకులు శివ, నరసింహులు, పరమేష్, పాండు, రవి, మహేష్, మద్దిలేటి, మౌల, సత్యమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో చిన్నారులకు గుండె ఆపరేషన్లు

- వారం రోజులపాటు నిర్వహించనున్న బ్రిటన్ వైద్య బృందం
- చార్లీస్ హార్ట్ హీరోస్ క్యాంప్ పేరుతో నిర్వహణ
- ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు మిలీనియం బ్లాక్‌లో ప్రత్యేక శిబిరం

కందనూలు : పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో చిన్నారులకు ఉచితంగా వారం రోజులపాటు గుండె ఆపరేషన్లు చేయనున్నట్లు ఆస్పత్రి డైరెక్టర్ బీరప్ప ఆదివారం ప్రకటనలో తెలిపారు. అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి, ఐదేళ్ల లోపు చిన్నారులకు గుండెలో రంధ్రం, తదితర గుండె సంబంధిత వ్యాధులు ఉంటేచికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు. బ్రిటన్ డాక్టర్ రమణ దన్నపునేని ఆధ్వర్యంలో పదిమంది వైద్య బృందంతో పాటు నిమ్స్ కార్డియో థోరాసిక్ విభాగాధిపతి అమరేశ్వర రావు , వైద్య బృందంతో నిలోఫర్ ఆసుపత్రి వైద్యులు కూడా ఇందులో పాల్గొంచు కుంటున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు 040-23489025 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఫోన్ చేయాల్సిన సమయం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహిస్తారని నాగర్ కర్నూల్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ రచ్చ రఘు తెలిపారు.

ఆర్థిక అభివృద్ధే పభుత్వ లక్ష్యం

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



పెద్దకొత్తపల్లి : అన్ని వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పద్మావతి జూనియర్ కళాశాల ఆవరణలో ఎంపీటీసీ బెట్టరీ రేణుకనాగరాజు, మాజీ జెడ్పీటీసీ సింగారం వెంకటయ్య ఆధ్వర్యంలో కురువ, గొల్ల కులవృత్తుల వారికి 18 యూనిట్లను లబ్ధిదారులకు కొల్లాపూర్ ఎమ్మెల్యే గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో జరగని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని అన్నారు. కుల వృత్తుల వారు ఆర్థికంగా ఎదగాలని సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం అన్ని వర్గాల వారికి ఏదోరకంగా సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ధిని చేకూరుస్తున్నారని ,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నారని, అభివృద్ధి సంక్షేమ పథకాలలో తెలంగాణ ప్రభుత్వం దూసుకుపోతుందని అన్నారు. దేశంలోనే అభివృద్ధి అనే విషయంలో మొదటి స్థానాన్ని దక్కించు కుందని అన్నారు. ఈ నెల 16న పాలమూరు -రంగారెడ్డి- నాగపూర్ రిజర్వాయర్లను నింపి చివరి ఆయకట్టు వరకు వ్యవసాయానికి, ఇంటింటికీ మంచినీరు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఇంటింటికీ నీరందించిన అపర భగీరథుడని అన్నారు. అనంతరం కొల్లాపూర్ లో బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ఈబహిరంగ సభకు విజయవంతం చేయడానికి అందరూ వచ్చి విజయవ ంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షు డు గణేష్ రావు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ రాము యాదవ్ , మాజీ జెడ్పీటీసీ సింగారం వెంకటయ్య, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి ,రాధా సుగుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి ,బీఆర్ఎస్ నాయకులు తగిలి వెంకటస్వామి, సత్యనారాయణ ,కరుణాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ యాదవ్, బీరం శ్రీనివాస్ రెడ్డి, బాల మల్లయ్య పాల్గొన్నారు.

కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వినతి

కొల్లాపూర్ : నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావుని ఆదివారం కలిసి ఈ నెల 18నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేల కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రావు మాట్లాడుతూ మొన్న జరిగిన చేవెళ్ల సభలో మా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో భాగంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీల రిజర్వేషన్లు 18పెంచుతామని,ఎస్సీ వర్గీకరణకు గట్టి చర్యలు తీసుకుంటామని అధిష్టానం ప్రకటించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ బ్లాక్ అధ్యక్షులు రాము యాదవ్ , కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు గాదెల సుధారాణి , రత్నాప్రభాకర్ రెడ్డి ,కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని మర్లబీడ్ గ్రామానికి చెందిన కట్టిక సలీం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరిత మృత దేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన సంస్కరణల నిమిత్తం ఆర్థిక సాయం చేశారు. కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖరరెడ్డి,కేటిదొడ్డి సింగిల్ విండో డైరెక్టర్‌సురేష్,వీరన్నరాము, సురేష్, రాముడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్య బీమా : ఎమ్మెల్యే



ధరూర్ : తెలంగాణ ప్రభుత్వం మండలాలలో వివిధ గ్రామాలలోని పేదలకు ఆరోగ్య శ్రీ ద్వారా ఆరోగ్య బీమా సౌకర్యం మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలలో పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఆరోగ్య బీమా ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు చెల్లిస్తున్నట్లు తెలిపారు.ప్రతిఒక్కరూ ఆరోగ్య బీమా కార్డును నమో దు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యే వాలంటీర్స్ ద్వారా ఆరోగ్య బీమా కార్డును నమోదు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు , ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పోరాట యోధురాలు ఐలమ్మ : కలెక్టర్





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన సాయిధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ అని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డీఓ సీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తితో, ఆమె చూయించిన బాటలో పేదల సంక్షేమం కోసం జిల్లా ప్రజలు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సంక్షేమ అధికారి సరోజ, డీపీఆర్ ఓ చెన్నమ్మ, కార్యాలయ ఏ ఓ వీరభద్రప్ప, 36 వార్డు కౌన్సిలర్ జయశ్రీ, రజక నర్సిములు, నాగరాజు, ఆంజనేయులు, నర్సిములు, బుజ్జిబాబు, విజయకుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీర వనిత చాకలి ఐలమ్మ : అదనపు ఎస్పీ

సాయుధ తెలంగాణ పోరాటంలో వీరవనిత చాకలి ఐలమ్మ కనబర్చిన పోరాటం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి అని అదనపు ఎస్పీ ఎన్. రవి అన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 38 వ వర్ధంతిని పురస్కరించుకుని అదనపు ఎస్పీ ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపించి అట్టడుగు వర్గాలకు అండగా నిలిచారని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట పటిమ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎన్నో ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఆర్. ఐ వెంకట్ , ఆర్. ఎస్సై చంద్రకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో.. ప్రజా పోరాటాలను కొనసాగిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగిద్దాం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38వవర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటంలో ఐలమ్మ పాత్ర గణనీయమైందని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం ఆంధ్ర మహాసభ పేరుతో దొరల దౌర్జన్యలను, ఆకృత్యాలను ఎదిరించిన మట్టి మనుషుల చరిత్ర అని అన్నారు. విసునూరు రామచంద్ర రెడ్డికి వ్యతిరేకంగా గడీలను బద్దలు కొట్టి గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. ఆ స్ఫూర్తితో 10 లక్షల ఎకరాల భూమిని పంచడం జరిగిందని అన్నారు. బాంచన్ కాల్ మొక్కుతా అన్నవారి చేత బందూకులు పట్టించి పోరాటం నడిపినట్టువంటి చరిత్ర ఆమెదని అన్నారు. చాకలి ఐలమ్మ సాగుచేసిన భూమిలో ధాన్యాన్ని ఎత్తుక పోవడానికి దొరలు వస్తే ఎర్రజెండా అండతో వారిని తరిమి కొట్టినట్టువంటి చరిత్ర ఐలమ్మదని అన్నారు. నిజాం నవాబుకు, దొరలకు వ్యతిరేకంగా పోరాటం జరిగినటువంటి మట్టి మనుషుల చరిత్రను నేడు బీజేపీ వక్ర భాష్యాలు చెబుతూ హిందూ, ముస్లిం కొట్లాటగా ముస్లింలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్రగా చరిత్రను చెరిపేసే విధంగా ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు ఎం. ఆంజనేయులు, నరసింహ, రామకృష్ణ, రఘు, లక్ష్మన్న, తిరుపతన్న, వీరేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు స్ఫూర్తి ఐలమ్మ..

మహిళలకు స్ఫూర్తి ఐలమ్మ అని జిల్లా కార్యదర్శి ఎ. నర్మద అన్నారు. ఆదివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతిని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎ. నర్మద, చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు దొరలు, దొరసానుల పెత్తనాలపై ఎదురు తిరిగిన ధీరశాలి ఐలమ్మ అన్నారు. తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక రైతాంగ పోరాట నిర్మాణంలో కీలకమైన వ్యక్తి అని అన్నారు. ఒక వైపు తమ దేశాన్ని వదిలివెళ్లండి అంటూ భారతదేశ ప్రజలు బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహిస్తున్న కాలంలో తమ భూములను వదిలి వెళ్లాలంటూ ఐలమ్మ వంటివాళ దేశీయ భూస్వామ్య పెత్తందారీతనానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం ఈ డెబ్బై అయిదేళ్ల చరిత్రలో ఎవరికి అమృతాన్ని పంచింది? ఎవరి పాలుకు కాలకూటాన్ని మిగిల్చిందన్న విషయం అర్థం చేసుకొనటానికి వీలవుతుందని, ఐలమ్మ 1895లో వరంగల్ జిల్లా కిష్టాపురంలో చాకలి కుటుంబంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలు దంపతులకు జన్మించిందని పేర్కొన్నారు. పది,పదకొండేళ్ల వయసులో పాలకుర్తికి చెందిన చిట్యాల నరసింహతో వివాహం జరిగింది. పట్టుదలతో ఐలమ్మ నిలబడటం నల్లగొండ అంతటా భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ఎక్కడికక్కడ రాజుకొని మండటానికి ఉత్ప్రేరకాలయ్యాయి. దేశముఖ్‌ల అధికారానికి, అహంకారానికి పెను సవాళ్లై నిలిచాయని, తమభూమి తాము నిలుపుకోవటం కోసం విసునూరి రామ చంద్రారెడ్డికి వ్యతిరేకంగా ఐలమ్మ కుటుంబం ప్రారంభించిన పోరాటం నాలుగైదేండ్ల పాటు సాగినట్లు తెలిపారు. నిజాం రాజ్య పాలన కాలపు ఈ భూ సంబంధాల వ్యవస్థ డెబ్బై అయిదేండ్ల స్వాతంత్ర్యో భారతంలో మరింత సంక్లిష్టంగా మారటం చూస్తాం. భూమి మీద వ్యవసాయం కోసం కాక,భూమి లోపలి ఖనిజాలతో వ్యాపారానికి బహుళజాతి కంపెనీలు, బడా పెట్టుబడిదారులు భూ బకాసురులయ్యారని అన్నారు. ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడులను ఆహ్వానించే సంబురంలో ఆ భూ బకాసురుల పక్షం వహించాయని, ఈ పరిస్థితులలో ఆంధ్రా, ఒడిషా సరిహద్దుల నుంచి మణిపూర్ వరకు దేశమంతటా భూమి కోసం,ఉనికి కోసం ఐలమ్మ వారసులు భూపోరాటాలు చేస్తున్నారని తెలిపారు.

ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం..

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ పూలమాల వేసి నివాళులర్పించారు.తెలంగాణ మహిళల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాగిరెడ్డి , నరహరి , శ్రీనివాసులు , శ్రీను, కృష్ణ, దౌలు ,గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, నజీర్ అహ్మద్, నవీన్ రెడ్డి, భగీరథ వంశీ, ధర్మ నాయుడు , శంకర్, జగదీశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాసిర్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గంజి పేట మధు, గద్వాల మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థినికి ఘన సన్మానం




గట్టు : మండలంలోని గొర్లఖాన్‌ఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వసంత కుమార్ కుమార్తె సరితా రాణి ప్రభుత్వ కోటాలో ఎంబీబీఎస్ సీట్ సాధించింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర యేసన్న ఆధ్వర్యంలో ఆదివారం గొర్లఖాన్ దొడ్డి గ్రామానికి చేరుకొని దళిత కులానికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని సరితారాణిని ఆమె నివాసంలో పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర యేసన్న మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వసంత్ కుమార్ కుమార్తె సరితా రాణి ప్రభుత్వ కోటాలో ఎంబీబీఎస్ సీట్ సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. సరితా రాణి చదువుపట్ల నిరంతరం కృషి చేసిన వారి తల్లిదండ్రులు వసంత్ కుమార్, శకుంతల కృషి మరువలేనిదన్నారు. చదువులో వెనుకంజ వేయకుండా తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని ఈ విధంగా ఉన్నతమైన స్థాయిలో ఎంబీబీఎస్ సీట్ సాధించడం ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శనం అని అన్నారు. విద్యార్థి, విద్యార్థునులు సరితా రాణిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సమాజంలో పేదల బతుకులు మారాలంటే చదువుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అయిజ అంజనేయులు , మిట్టదొడ్డి ఇమ్మానేయులు ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ ,ముచ్చోనిపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ ఎమ్మార్పీఎస్ నఅధ్యక్షుడు దేవేందర్, మాచర్ల ఎంజీ నర్సింహులు , గొర్లఖాన్ దొడ్డి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

రాజుసాగర్‌కు సద్గురు పురస్కార్



గట్టు : గత పది సంవత్సరాలుగా గట్టు మండలంలో గ్రామ స్వరాజ్యం కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా గ్రామ స్వరాజ్యం సంస్థ అధ్యక్షుడు రాజు సాగర్ కు హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సద్గురు పురస్కార్ అవార్డును విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ చైర్మన్ సత్య వోలు రాం బాబు అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వగురువరల్డ్ రికార్డ్స్ హైదరాబాద్ సంస్థ విశ్వగురు ఉపాధ్యాయుల అవార్డ్స్ బహుకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ , ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



వంగూరు : మండల కేంద్రంలో గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని సూచించారు. బడుగు,బలహీన వర్గాల వారికి ఎన్ని పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వానిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి మాజీ అధ్యక్షులు గణేష్ రావు , సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు హమీద్, లాలు యాదవ్, హరినాథ్ , రాజా రంగారావు , శ్రీపతిరావు, అరవింద్ రెడ్డి , బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఐలమ్మకు ఘన నివాళి



కోడేరు : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎదిరొడ్డి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పీ. నరసింహ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం గ్రామంలో భూస్వాలకు ఎదురొడ్డి పోరాడిన వీర వనిత అని ఆమె సేవలను కొనియాడారు. ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి మహిళలు యువతీ, యువకులు అన్యాయాలు, అక్రమాలకు వ్యతిరేకంగాపోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వీ. రవి, శాఖ కార్యదర్శి మరాఠీ వెంకటయ్య, సీపీఐ(ఎం) నాయకులు చంద్రమౌళి, వీ రాజేష్, ప్రజాసంఘాల నాయకులు బీ రాజేష్, చాకలి కృష్ణ, కోడేరు మాజీ ఉపసర్పంచ్ కే.లక్ష్మయ్య, డేగ శివుడు, ఎన్. శ్రీకాంత్, ఎస్. నరసింహ,వీ .ధర్మయ్యలు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
నారాయణపేట
సోమవారం 11 సెప్టెంబర్ 2023

పొంగిపొర్లిన వాగులు



రేవల్లి : మండలం మొత్తంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. అలాగే, మండలంలోని చెరువులన్నీ సగంపైనే నిండిపోయాయి. కనీసం మూడున్నర గంటల సమయం పైనే కురిసిన వర్షంతో మండలంలోని అన్ని గ్రామాలలో చిన్న చిన్న పిల్ల కాలువలతో సహా వరి చేలు పూర్తిగా వర్షపు నీటితో నిండి పోయాయి. మండలంలో కొన్నిచోట్ల పూర్తిగా నిండిపోగా, మరికొన్ని చోట్ల, వరిచేలలో సగానికి పైగా నీరు నిండింది. ఈ విషయంలో కొందరు రైతులు ఆనందం వ్యక్తం చేయగా, మరి కొందరు పంట నష్టం అయిపోతుందని ఆందోళన చెందుతున్నారు. ఈ వర్షం ఇలాగే కురిస్తే.. పైరు పెరిగే పరిస్థితిలో ఉంది కాబట్టి, పెరగదేమోనని ఆందోళన చెందుతున్నారు.

సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : ఆధునిక సాంకేతికత వచ్చిన తర్వాత ప్రపంచం మొత్తం అరచేతులలోకి వచ్చినట్టు ఇదే సమయంలో సోషల్ మీడియా జనాలపై ఎక్కువగా రెచ్చగొట్టే పోస్టుల తీవ్రత, రీచ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించిందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా, అప్రమత్తతతో వ్యవహరించాలని, లేదంటే తగిన పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు సామాజిక మాధ్యమాన్ని వాట్సాప్ గ్రూప్లలో, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ సక్రమంగా వాడుకోవాలని, అట్లాకాకుండా ఒక వ్యక్తికి, సామాజిక వర్గనికి, పార్టీల స్వేచ్ఛకు ,భద్రతకు, గౌరవానికి భంగం కలిగేవిధంగా రెచ్చగొట్టే, కోపొద్రేకంగా ఉండే పోస్టులను ఎవరైనా పోస్టులు చేస్తే శాంతి భద్రలకు భంగం కలుగుతుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. చట్ట పరమైన చర్యలు తప్పనని ఎస్పీ సూచించారు. గ్రూప్ అడ్మిన్ తక్షణమే అట్టి పోస్టులను గ్రూపు నందు తొలగించాలని, లేనియెడల పోస్ట్ చేసిన వారిపై , గ్రూప్ అడ్మిన్ లపై ఇండియన్ పీనల్ కోడ్ , ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాజీ యాక్ట్ 2008 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

దొరదొడ్డిగా.. అంబేద్కర్ భవనం

- పత్తి నిల్వవలతో నింపిన వైనం



తిమ్మాజిపేట : నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలంలోని భాజీపూర్ గ్రామంలో గల అంబేద్కర్ భవనం ఆ గ్రామ దొర దొడ్డిగా మారింది. దళితుల సామూహిక భవనంగా, ఆత్మగౌరవ ప్రతీకగా చెప్పుకునే అంబేద్కర్ భవనం స్థానిక ఎస్సీ కమ్యూనిటీ ప్రజల అవసరాల కోసం నిర్మించుకున్నది. ఆయా ప్రజల పెళ్లిళ్ల పేరంటాలు, సమావేశాల లాంటి కార్యక్రమాల కోసం వాటిని వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఈ గ్రామంలో మాత్రం అందుకు విరుద్ధంగా.. గ్రామానికి చెందిన ఓ పేరు మోసిన దొర ఆక్రమించేశాడు. తన పొలంలో పండిన ప్రతి పంటను ఏకంగా అంబేద్కర్ భవనంలో నిలువ చేశాడు. తనని అడిగే వారూ ఎవరూ లేరన్న ధీమానో.. ఏమో గానీ భవనంలో నిలువ ఉంచిన పత్తిని ఖాళీ చేయడం లేదు. గత కొంత కాలంగా ఈ తతంగాన్ని గమనిస్తున్న దళితులు సైతం ఎవరికీ చెప్పుకోలేక.. చెబితే తమకు ఎలాంటి ఆపద వస్తుందోనని భయపడుతున్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి అంబేద్కర్ భవనాన్ని ఆక్రమించిన సదరు దొరపై చర్యలు తీసుకోవాలని, అంబేద్కర్ భవనాన్ని దళితులకు అప్పగించేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గడపగడపకు కాంగ్రెస్..





పెద్దకొత్తపల్లి : మండలంలోని వెన్నచర్ల గ్రామంలో ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజా రాముడు ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకు గ్రామస్తులు బాణసంచా కాల్చి ,డప్పు వాయిద్యాలతో గజమాలతో సన్మానించారు. అనంతరం ఆయన గ్రామంలోని గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పథకాలను, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ విధానాలను, రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఎస్సీ , ఎస్టీ డిక్లరేషన్ ,ఇందిరమ్మ పక్క ఇళ్ల పథకం ద్వారా సొంత ఇళ్ళు నిర్మాణం కోసం రూ. 6లక్షలు అందజేస్తామని, అదేవిధంగా అంబేద్కర్ అభయహస్తం పథకం, ఎస్సీ, ఎస్టీ నిరుపేదలకు రూ.12లక్షలు అందించి వారిని ఆర్థికంగా ఆదుకుంటామని, ఎస్సీ ,ఎస్టీలకు రిజర్వేషన్ 18శాతం పెంచుతామని, ఎస్సీ వర్గీకరణకు గట్టి చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ బ్లాక్ అధ్యక్షులు రాము యాదవ్ , జిల్లా తాలూకా, మండల ,గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

రేవల్లి : చంపుతానని బెదిరింపులకు గురిచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గోపాల్ పేట్ మండల ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. గోపాల్‌పేట్ అనంతపురం గ్రామానికి చెందిన దవడ పర్వతాలు తండ్రి పేరు కృష్ణయ్య, వయసు (45) ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో పొలం దగ్గర నుంచి ఇంటికి వెళ్తుండగా మధ్యలో అడ్డగించి అదే గ్రామానికి చెందిన " కాటమొని బాలరాజు " అనే వ్యక్తి, పాత కక్షలు మనసులో పెట్టుకొని చేతులతో కొట్టి చంపుతానని బెదిరించగా, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయం నిర్మాణానికి విరాళం



బిజినేపల్లి : మండలంలోని గౌరారం తండా గ్రామపంచాయతీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి నాగర్‌కర్నూల్ జిల్లా మార్కెట్ కమిటీ అధ్యక్షులు గంగన మోని కురుమయ్య రూ.50వేలు విరాళంగా ఆ గ్రామ సర్పంచ్ చందు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఆనమోనీ ముదిరాజ్ సత్యం, తాండ నాయకులు బద్య నాయక్, గోపి నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్ : ఎస్ఐ

కందనూలు : మండలం తూడుకుర్తి గ్రామానికి చెందిన బోనగల రాజు అను వ్యక్తి భార్య డెలివరీ కొరకు నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి అతని పల్సర్ మోటార్ సైకిల్‌ను ఆస్పత్రిలో పార్క్ చేసిన మోటార్ సైకిల్ కనిపించలేదని, అతనితో పాటు గంగారం గ్రామానికి చెందినా జిల్లెల చరాన్ మోటార్ సైకిల్ కూడా కనిపించక పోవడంతో దొంగలు మోటార్ సైకిల్లు దొంగిలించారని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా ఆదివారం వనపట్ల గ్రామానికి చెందిన ఒర్సు ఆంజనేయులు తండ్రి బలరాజ్ అను నేరస్థుని నాగర్‌కర్నూల్ బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా గుర్తించి విచారించగా అతనితోపాటు ముగ్గురు స్నేహితులతో కలిసి నేరం చేసినట్లుగా ఒప్పుకున్నాడని ఎస్ఐ మహేందర్ తెలిపారు. నాగర్‌కర్నూల్‌లో చేసిన నేరంతో పాటు గతంలో కూడా శంషాబాద్, మోయినాబాద్, హయత్నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడినట్టు ఒప్పుకున్నాడని తెలిపారు. అతని వద్ద నుంచి ఐదు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆయనతో పాటు నేరానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని ఎస్ఐ తెలిపారు.

భూమి, భుక్తి కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మ

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి

నారాయణపేటటౌన్ : భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆమె చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. భూమి, భుక్తి , విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని అన్నారు. నాడు పేదలు భూమి సాగు చేసుకుంటున్న భూమిలోని పంటలను దౌర్జన్యంతో ఎత్తుకెళ్లేవారని, వారిని ఎదిరించిన ఘనత చాకలి ఐలమ్మకు దక్కుతుందని పేర్కొన్నారు. నాటి పరిస్థితి నేటి ప్రభుత్వం బీదల భూములు లాక్కోవడం చేస్తున్నదని , అందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులై ముందుకు సాగి ఐలమ్మని స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ , కాశప్ప, ఏ.వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్దలో..

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దాం. దామరగిద్ద మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని దామరగిద్ద మండల కేంద్రంలో ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ తెలంగాణలో నిజాం కాలంలో పేదలు భూమి లేక బానిసలుగా భూస్వాములు జమీందారుల పాదాల కింద నలిగిపోతున్న రోజుల్లో వీరనారి చాకలి ఐలమ్మ 4ఎకరాల భూమి కౌలుకు తీసుకొని సాగు చేసుకుం టున్నా భూమిలోని పంటను భూస్వాముల గుండాలు దౌర్జన్యంతో ఎత్తుకెళ్లాలని చూస్తే చాకలి ఐలమ్మ సంఘం నాయకులతో కలిసి తుపాకి చేతబట్టి తిరుగుబాటు చేసి తన పంటను కాపాడుకొని తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణసాయుధ పోరాటానికి నాంది పలికిందన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ వ్యాప్తంగా పేదలు భూములు స్వాధీనం చేసుకునేందుకు తెలంగాణ సాయుధ పోరాటం సాగిందన్నారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది బలయ్యారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత ఎర్రజెండాదన్నారు. తెలంగాణలో మళ్లీ పేదల భూములు ప్రభుత్వం కబ్జా చేయడానికి పూనుకున్నది అన్నారు. ఐల మ్మ స్ఫూర్తితో పేదలకు భూములు దక్కేవరకు పోరాడాలన్నారు.



కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు జోషి,రజక సంఘం అధ్యక్షులు రాములు, వెంకటప్ప పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో..

చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి బీసీ అభివృద్ధి శాఖ అధికారి కృష్ణమాచారి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని కన్యాకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ నైజాం ప్రభుత్వానికి ఎదురీడి పోరాడిన వీర వనిత అని, తెలంగాణా సాయుధ పోరాట యోధురాలని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో రజక సంఘం నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా, మండల నాయకులు

కొల్లాపూర్ : ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డీ.ఈశ్వర్ అన్నారు. ఆదివారం పెంట్లవెల్లి మం డల కేంద్రంలో స్థానిక గ్రంధాలయం వద్ద సీపీఐ(ఎం) పెంట్లవెల్లి మండల కమి టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డీ. ఈశ్వర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్ర గణనీయమైందని అన్నారు. భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం అప్పుడున్న ఆంధ్ర మహాసభ పేరుతో దొరల దౌర్జన్యలను ఆకృత్యాలను ఎదిరించిన మట్టి మనుషుల చరిత్ర అని అన్నారు. చాకలి ఐలమ్మ సాగుచేసిన భూమిలో ధాన్యాన్ని ఎత్తుక పోవడానికి దొరలు వస్తే ఎర్రజెండా అండతో వారిని తరిమి కొట్టినట్టువంటి చరిత్ర ఐలమ్మదని అన్నారు. నిజాం నవాబు, దొరలకు వ్యతిరేకంగా పోరాటం జరిగినటువంటి చరిత్రను మట్టి మనుషుల చరిత్రను నేడు బీజేపీ వక్ర భాష్యాలు చెబుతూ హిందూ , ముస్లిం కొట్లాటగా ముస్లింలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్రగా చరిత్రను చెరిపేసే విధంగా ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు తరుణ్ , ఆర్.రాము , పల్లె రామకృష్ణ ,డీ. రాజు, శ్రీనివాసులు, చిట్టెమ్మ, చిన్నమ్మ, మంజు,సందీప్, శివ, కురుమయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో..

వీర వనిత చాకలి ఐలమ్మ..



కొల్లాపూర్‌లో..

భూమి,భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం భూస్వాములపై అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బీ. శివ వర్మ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్టీఓ చౌరస్తాలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ రైతాంగ పోరాటంలో భూస్వాములకు, జమీందారులకు వ్యతిరేకంగా ఆమె పోరాటం వెలకట్టలేనిదని అన్నారు. ఐలమ్మ కుటుంబం కూడా సీపీఐ(ఎం)తో నేటికీ ఉన్నదని అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో భవిష్యత్‌లో భూ పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండీ సలీం, బత్తిని రాజు, తరుణ్, సందీప్, శివకుమార్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి..

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) మండల నాయకులు, రజక వృత్తిదారుల సంఘం నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. దశరథం మాట్లాడుతూ చాకలి ఐలమ్మ నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన వీర వనిత అని, తెలంగాణ ప్రజలను చైతన్యం చేసిన వీర వనిత అని. ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలవ కూల్ సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి డిబేట్ శంకర్ . రజక వృత్తిదారుల సంఘం నాయకులు బాలస్వామి , చంద్రయ్య , రాముడు , సలేశ్వరం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గణేష్ రావు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్టా రాజేందర్ గౌడ్ ,మాజీ జెడ్పీటీసీ సింగారం వెంకటయ్య, బెట్టరి నాగరాజు ,మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, జిల్లా దళిత సమైక్య అధ్యక్షులు ఎదురపల్లి కాశన్న తదితరులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పోరాట యోధురాలు ఐలమ్మ..

మదనాపురం : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని సీపీఐ(ఎం) మండల నాయకులు వెంకట్రాములు అన్నారు. మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు విష్ణు, వార్డ్ సభ్యులు, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు కోటకొండ చెన్నయ్య, రజక సంఘం నాయకులు సత్యం, ప్రజా నాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిరంజీవి, మాసన్న, భగత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో..



మదనాపురంలో..

నేటి ప్రజావాణి రద్దు

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం అనివార్య కారణాల వల్ల రద్దు చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరూ అర్జీలు తీసుకుని కలెక్టర్ కార్యాలయానికి రావద్దని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా సమ్మె చేద్దాం

- అంగన్‌వాడీ టీచర్స్ , హెల్పర్స్

నారాయణపేటటౌన్ : అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జరిగే సమ్మెలో ఐక్యంగా పాల్గొనాలని అంగన్‌వాడీ టీచర్స్ , హెల్పర్స్ యూనియన్ నాయకులు పేర్కొ న్నారు. ఐసీడీఎస్ అధికారుల బెదిరింపులు మన పోరాటం ముందు దిగదుడుపేనని నిరూపిద్దామని అన్నారు. తెలంగాణ ఆవిర్భవించి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకున్న మనల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదని, కనీస వేతనం అమలు చేయడం లేదని,వెట్టిచాకిరీకి గురి చేస్తున్నదని అన్నారు. ఐసీడీఎస్‌కు సంబంధం లేని అనేక పనులను అంగన్వాడీలకు అప్పజెప్పి సెంటర్ నిర్వాహణకు ప్రభుత్వమే ఆటంకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ యాప్ల అనేక రకాల రికార్డుల నిర్వహణ, సెక్టర్ మీటింగ్, ప్రాజెక్టు మీటింగ్, గృహ సందర్శన తదితర పనులతో ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం తమని పర్మినెంట్ చేయాలని మనమంతా ముక్తకంఠంతో నినాదిద్దాం అని పిలుపునిచ్చారు. పలుమార్లు వినతి పత్రాలు, ధర్నాలు, ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఈ సమ్మె సైరన్ మోగించడం జరిగిందని పేర్కొన్నారు. సమ్మెలోకి వెళ్లకూడదని అధికారులు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారని వాపోయారు. అధికారుల ప్రయత్నాలు వమ్ము చేద్దాం. పోరాడితే పోయేదేమి లేదు.. సమస్యలు తప్పా అనే యుద్ధ నినాదంతో ముందుకు కదులుద్దాం అని అన్నారు.

ఘనంగా పల్లకీ సేవ



ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన వ్యాసరాల మహర్షిచే ప్రతిష్ఠించిన పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం రాత్రి స్వామివారి పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నరసింహ చారి జ్యోషిచే స్వామివారిని పల్లకీలో గర్భాలయం చుట్టూ ప్రదిక్షణలు చేయించారు. ఈ సందర్భంగా భక్తులు అడుగుల భజన, చెక్కభజన, భజన సంకీర్తనలతో ఆలయ ప్రాంగణాన్ని భక్తి పారవశ్యంతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ మెంబర్ మహేష్ గౌడ్, నిమ్మకాయల హనుమంతు, రామాంజనేయులు, దత్తప్ప,హెచ్ నరసింహ, నాగిరెడ్డి ,నరసింహారెడ్డి, వెంకప్ప గౌడ్, రామలింగంగౌడ్ ,ఉప్పురాజు, కుక్కలి వెంకటప్ప, బుర్జు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత..



హన్వాడ : మండలంలో పులిపోనిపల్లి గ్రామంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్‌కి మాజీ జెడ్పీటీసీ బీ నరేందర్ తన అభిమానాన్ని చాటుకున్నారు. మెజార్టీతో గెలుపొందిన రాష్ట్ర మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్ మూడవ సారీ లక్ష మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ ఒక లక్ష 11 వేల 111 రూపాయలు చెక్కును అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధిని ఎంతో చేశారని అన్నారు. రానున్న రోజుల్లో మంచి మెజార్టీతో గెలుపొంది మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని ఎన్నికల ఖర్చు కోసం ఈ చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు , ఉప సర్పంచ్ గోపాల్ , మండల నాయకులు పాల్గొన్నారు.